ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 12 పేజీలు

ప్రకాశం బాపట్ల

'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పుల్లారావు

అన్ని వర్గాలనూ

మోసం చేస్తున్న మోడీ

'నయవంచన' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గత పది సంవత్సరాల పాలనలో దేశంలోని అన్ని వర్గాల వారినీ మోడీ మోసం చేశారని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎవి.పుల్లారావు అన్నారు. 10 సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనపై ఆంధ్రప్రదేశ్ పౌర సంఘాలు ప్రచురించిన 'నయవంచన.. 10 సంవత్సరాల నిరంకుశ పాలన' పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఒంగోలులోని ఎల్‌బిజి భవన్‌లో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు జి.శేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో తొలుత నయవంచన పుస్తకావిష్కరణ జరిగింది. అనంతరం ఎవి. పుల్లారావు పుస్తక పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులను, మహిళలను, రైతులను, దళితులను ఇలా దేశంలోని అన్నీ వర్గాలను మోడీ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే నల్లధనం వెనక్కి తెస్తామని, నిత్యావసర వస్తువులు, పెట్రోలు తదితర అన్నింటి ధరలు తగ్గిస్తామని బిజెపి నమ్మబలికిందన్నారు. అధికారంలోకి వచ్చాక అన్నింటి ధరలు పెంచుతూ రోజు వారీ దోపిడీకి పాల్పడిన విధానం ఈ పుస్తకంలో వివరించబడిందని ఆయన తెలిపారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని బలహీనపర్చే విధానాలు అమలు పర్చబడ్డాయన్నారు. 10 సంవత్సరాలుగా అవినీతి, నిరంకుశ, మోసపూరిత పాలన చేస్తున్న బిజెపితో రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు అంటకాగడం దారుణమన్నారు. బిజెపి పది సంవత్సరాల పాలనలోని మోసాలను ▶ 2లో

పంపిణీపై కసరత్తు.!

- ఓటుకు రూ.2 వేలా? రూ.3 వేలా?
- ఒంగోలుపైనే ఇప్పుడు అందరి దృష్టి
- సమస్యాత్మక నియోజకవర్గంగా గుర్తించిన ఈసీ
- పోస్టల్ బ్యాలెట్‌కు ఈ పాటికే రూ.5 వేలు పంపిణీ!

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఇప్పటిదాకా ఎంత ఖర్చుపెట్టినా ఒక లెక్క. ఆఖరు ఘట్టంలో ఓటర్లకు పంచేవే ఓట్లు రాల్చుతాయని అభ్యర్థులు గట్టి ధీమాలో ఉంటారు. కొందరు చివరివరకూ డబ్బులను పాదుపుగా వాడుతుంటే కొందరు ధారాళంగా ఖర్చు పెడుతున్నారు. ఇప్పుడే అసలు ఘట్టం వచ్చేసింది. ఓటర్లకు పచ్చనోట్లు పంపిణీ చేసేందుకు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే అభ్యర్థులు బృందాలను ఏర్పాటు చేశారు. వార్డుల్లో పార్టీ బాధ్యుల సాయంతో ఓటర్లకు నగదు పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

స్థానికంగా ఉండే పార్టీ కార్యకర్తలకో లేక నేతలకో ఇస్తే సక్రమంగా పంపిణీ చేయలేరనే భావనలో ఉంటారు. కొందరు మింగేస్తారనే భయం కూడా అభ్యర్థులను వెంటాడుతోంది. గతంలో ఇలాంటి అనుభవాలూ ఉన్నాయి. అందుకే ఇప్పుడు ఓటర్లకు పంచే బృందాలు వేరుగా ఉన్నాయి. బయట వారిని తెప్పించి ఈ పని అప్పగిస్తారు. స్థానికంగా ఉండే నేతలు వార్డుల్లో ఓటర్లను చూపిస్తే వాళ్లకు ఇస్తారు. ఈ ప్రక్రియ ఎన్నికల్లో సహజంగా జరిగేదే.. ఇక ఇప్పుడు ఎంత ఇవ్వాలనే దానిపైనే తర్జనభర్జన పడుతున్నారు. పశ్చిమాన వెయ్యి నుంచి రూ.1500 వరకూ ఇచ్చే యోచనలో ఉంటే తూర్పు నియోజకవర్గాల్లో రూ.2 వేలు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. అందరి దృష్టీ ఇప్పుడు ఒంగోలుపైనే ఉంది. మాజీ మంత్రి బాలినేని, మాజీ ఎమ్మెల్యే దామచర్ల మధ్య హోరాహోరీ నెలకొంది. ఎవరు ఎంత ఇస్తారనే దానిపై చర్చ సాగుతోంది. ఒంగోలులో అధికార పార్టీ అభ్యర్థి రూ.3 వేలు ఇస్తారనే ప్రచారం సాగుతుండగా ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థి కూడా అదే స్థాయిలోనే ఇస్తారా? లేక రూ.2 వేలు ఇస్తారా? అనే దానిపై చర్చ నడుస్తోంది. రేపోమాపో పంపిణీలు మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్‌లను ఈ పాటికే అభ్యర్థులు రూ.5 వేలు ఇచ్చేశారు. మరోవైపు ఎన్నికల కమిషన్ కూడా ఒంగోలు నియోజకవర్గాన్ని సమస్యాత్మకంగా గుర్తించింది. పోలింగ్ రోజున గొడవలు జరుగుతాయని అంచనా వేశారు. రెండు గ్రూపుల మధ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని నిఘా వర్గాలు గుర్తించాయి. అదనపు కేంద్ర బలగాలను పెట్టాలని ఈసీ ఆదేశాలు జారీచేసింది. మారిన రాజకీయ సమీకరణల్లో ఇక్కడ పోటీ గట్టిగానే ఉందనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరు గెలిచినా తక్కువ మెజార్టీ అనే ప్రచారం కూడా ఉంది. పోల్ మేనేజ్‌మెంటే కీలకంగా భావిస్తున్నారు. ఈ ప్రక్రియలో ఆధిపత్యం కోసం ఇరువర్గాలు ప్రయత్నం చేసినపుడు ఖచ్చితంగా పోలింగు కేంద్రాల వద్ద ఉద్రిక్తతలు తలెత్తడం ఖాయం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగు రోజునే ఒంగోలులో ఉద్రిక్తత తలెత్తింది. రెండు గ్రూపుల మధ్య ఘర్షణలు కేసుల వరకూ వెళ్లాయి. ఇప్పుడూ అదే పరిస్థితి ఉంది. పోలీసులు అదనంగా ఒంగోలుపై ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మంత్రి ఆదిమూలపు సురేష్ పోటీ చేసిన కొండపిలోనూ మోహరింపు ఎక్కువగా ఉంది. ఇక బలహీనంగా ఉన్న చోట్ల ఎంపీ అభ్యర్థులు కూడా గట్టిగా దృష్టి సారించారు. అసెంబ్లీ అభ్యర్థులకు ఆర్థిక చేయూత ఇస్తున్నారు. ఏదేమైనా తూర్పు నియోజకవర్గాల్లో అభ్యర్థులు అప్పు చేసైనా గట్టిగానే ఇవ్వక తప్పడం లేదు. పశ్చిమాన అభ్యర్థులు ఆర్థికంగా పరిమితులున్నందున ఓటర్లకు తక్కువ మొత్తంలోనే ఇచ్చేందుకు సమాలోచనలు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు పోటీపడి ఎక్కువ ఇచ్చే పరిస్థితి ప్రస్తుతానికి ఎక్కడా కనిపించడం లేదు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

- నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం
- టిడిపి అభ్యర్థులు దామచర్ల, మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దామచర్ల, మాగుంటను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యులకు సముచిత స్థానం ఇస్తుందని, తాము ఎల్లప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటామని టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాలులో ఒంగోలు నియోజకవర్గంలోని ఆర్యవైశ్య కుటుంబసభ్యులతో ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి కొప్పురావూరి సురేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఒంగోలు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కుటుంబాలలో సమావేశంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి-బిజెపి-జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడటం శుభపరిణామమన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞులైన నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్యవైశ్యులు విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు తాతా ప్రసాద్, కనమర్లపూడి హరి ప్రసాద్, యక్కల తులసిరావు, పబ్బిశెట్టి భాస్కర్, పల్లపోతు వెంకటేశ్వర్లు, తాతా చెంచయ్య, మిరియాల కృష్ణ, టిడిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులు అజితారావు, సుధాకర్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

అభ్యర్థులు అజితారావు, సుధాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు, ఎంపీ అభ్యర్థి ఈదా సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నారుట్ల, తుమ్మలబయలు, చింతల, మర్రిపాలెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజితారావు మాట్లాడుతూ వైసీపీ, టిడిపిలు నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి తమ స్వప్రయోజనాలు చూసుకున్నాయని విమర్శించారు. ఎక్కడకు వెళ్లినా ప్రజలు కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా దక్కాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. జరగనున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజయ్యాయాదవ్, నాయకులు జంగ్లీ వెంకటేశ్వర్లు, జబ్బార్, కాకర్ల రాజయ్య, సిపిఎం నాయకులు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో కష్టపడి పనిచేయండి

- మాగుంట రాఘవరెడ్డి - పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రానున్న వారం రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని టిడిపి యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి కోరారు. కొత్తపట్నం మండల పరిధిలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. తొలుత గ్రామాల వారీగా నాయకులను పరిచయం చేసుకొని గ్రామాల్లోని పార్టీ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని వజ్జిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు స్వాములురెడ్డి, బ్రహ్మారెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు.. తెలుగుదేశం పార్టీలో మాగుంట రాఘవరెడ్డి సమక్షంలో చేరారు. వీరికి మాగుంట రాఘవరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అల్లూరులో వైసిపి నాయకులు జెట్టి హరిచంద్ర రెడ్డి కుటుంబ సభ్యులు జెట్టి సాయికుమార్‌రెడ్డి, జెట్టి శశికుమార్‌రెడ్డితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన కార్యాలయాన్ని రాఘవరెడ్డి

టిడిపిలో చేరిన వారితో మాగుంట రాఘవరెడ్డి

ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గేనం సుబ్బారావు, జంపాని రామచంద్రరావు, మండల పార్టీ అధ్యక్షులు ధ్వారపాకుల శ్రీనివాసరెడ్డి, బలగాని వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్న జానికరాం, అల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షులు దాసరి పోలయ్య, జి శ్రీనివాసరెడ్డి శ్యాంబాబు, పిట్టు శ్రీనివాసరెడ్డి, బలగాన్ని వెంకటనారాయణ, మేకల జక్రయ్య, దగ్గుబాటి రామారావు, దుంపల నాంచారయ్య దేశ రెడ్డి నారాయణరెడ్డి సామంతల శ్రీకాంత్ రెడ్డి, పాటిబండ్ల సుధాకర్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

10 కుటుంబాలు టిడిపిలో చేరిక

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి సమక్షంలో ముండ్లమూరు మండలం వేముల గ్రామానికి చెందిన వైసిపికి చెందిన 10 కుటుంబాలు టిడిపిలో చేరారు. స్థానిక మాగుంట కార్యాలయంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి మాగుంట ఆహ్వానించారు. కార్యక్రమంలో కొర్రపాటి శ్రీనివాసరావు, అయినాబత్తిన ఘనశ్యామ్, వి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా: జెడి శీలం

ప్రజాశక్తి-చీరాల

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ఇతర పార్టీలు కలిసి పోటీలో ఉన్న కూటమి వలన దళిత, బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనారిటీలకు ఒరిగింది ఏమీ లేదని, దేశాన్ని కార్పొరేట్ గద్దలకు ధారాదత్తం చేసి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని అధోగతి పాలుచేసిందని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జెడి శీలం అన్నారు. చీరాల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌ను ఎంపీ అభ్యర్థిగా తనకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం రాత్రి స్థానిక హరిదాస్ పేటలోని అడ్వకేట్ కరుణ కుమారి ఇంటి వద్ద ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా, ప్రత్యేక హోదా సాధించాలని అన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. కేంద్రంలో మతోన్మాదుల బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవాలని

ఇండియా వేదిక నాయకులతో ఎంపీ అభ్యర్థి జెడి శీలం

అన్నారు. ముందుగా నయావంచన 10 దారుణ మోసాలు పుస్తకాలు జెడి శీలం ఆవిష్కరించారు. సమావేశానికి దేవరపల్లి బాబురావు అధ్యక్షత వహించిన సమావేశంలో డేటా జోసెఫ్ కాంగ్రెస్ నాయకులు అలీం సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు,ఎల్ జయరాజు, పీ కొండయ్య,ఏం వసంతరావు, బుల్లి బాబు, దివాకర్, నీలం శ్యామేల్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా: కరణం వెంకటేష్

- ఘనంగా ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశం
- హాజరైన ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్

ప్రజాశక్తి-చీరాల: ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటానని వైసిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం ముంతావారి సెంటర్‌లో ఉన్న స్థానిక ఎన్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో గుంటూరు మాధవరావు అధ్యక్షతన ఆర్య వైశ్యుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ అభ్యర్థి కరణం వెంకటేష్, బాపట్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌లు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ వారు అభివృద్ధే సిఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయం అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలంటే వైసిపి అధికారంలోకి రావాలన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు రావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆర్యవైశ్యులందరూ వైసిపికి సంపూర్ణ మద్దతు తెలియజేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌కు రెండు ఓట్లు వేసి వైసిపి జెండాను నియోజకవర్గంలో ఎగురవేసేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అధికారంలోకి రాగానే వెంటనే ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని వెంకటేష్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చిమటా సాంబు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరకా సురేంద్ర, డాక్టర్ సెల్ అధ్యక్షులు హైమా సుబ్బారావు, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, గుంటూరు ప్రభాకర రావు, శిఖాకొల్లి వెంకటేశ్వర్లు, ప్రత్తి వెంకట సుబ్బారావు, తిరువీధుల రవి, చేబ్రోలు బాబాజీ, కొత్తమాసు పూర్ణచంద్రరావు, బాంబే సురేష్, అక్షంతల శ్రీనివాసరావు, ఆర్ వి స్వామి, వలివేటి మురళీకృష్ణ, కెవి సుబ్బారావు, వేముల నాగేశ్వరరావు, వేముల చంద్రశేఖర్, జిఎల్ నారాయణ, వి రాజా, జి విశ్వం పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింట్ కారంచేడు మండలం స్వర్ణ గ్రామ కాపరుస్థుడు సలగల జాన్ గారి కుమారుడు సలగల డేవిడ్ గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింట్‌కు సంబంధించిన ఆస్తి యొక్క క్రింది తెలిపిన లింక్ డాక్యుమెంట్స్ మా క్లయింట్ చీరాల గడియార స్థంభం వద్ద జిరాక్స్ తీసుకొను నిమిత్తం వెళ్ళుచుండగా క్రింద తెలిపిన డాక్యుమెంట్స్ జారిపోయినవి ఎంత వెతికిననూ కనిపించలేదు కాబట్టి ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని నా క్లయింట్ కుగాని అందజేయవలసిందిగా కోరుచున్నాను.

1) 16-11-2006 వ తేదీన గ్రాయబడిన విక్రయ దస్తావేజు. DOC.NO.6354/2006 chirala SRO

ఇట్లు
బందారుపల్లి హేమంత్ కుమార్,
అడ్వకేట్ అండ్ నోటరీ,
(కేంద్ర ప్రభుత్వం) చర్చి కాంపౌండ్,
చీరాల.523157.

అన్ని వర్గాలనూ మోసం చేసిన మోడీ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపే ఈ 'నయవంచన' పుస్తకం అందరు చదవాల్సిన పుస్తకమని పుల్లారావు తెలిపారు.

ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు సీఎస్ సాగర్ మాట్లాడుతూ బిజెపి దేశంలోని పరిశ్రమలు, బ్యాంకులు తదితర అన్ని రంగాలను దివాలా తీయించిందని, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ , కార్పొరేట్‌లకు దేశాన్ని దోచిపెట్టిందన్నారు. సిఐటియు నాయకులు దామా శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను ఏకపక్షంగా హరించివేసిందని, కార్మికులకు పని బద్రత లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సైన్స్ పట్ల ఆసక్తితో లేదని, ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఆమోదించిన డార్విన్ జీన పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల నుండి తొలగించిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల నిర్లక్ష్య పూరిత ధోరణి కలిగిఉందని, పరిశోధనలకు ప్రాధ్యాతన ఇవ్వడం లేదని, శాస్త్రీయ దృక్పథం లేని పాలనలో దేశాభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన జి.శేషయ్య మాట్లాడుతూ విద్యారంగాన్ని ప్రయివేటు పరం చేసే చర్యలను ఎదుర్కోవాలని, దేశంలో నెలకొన్న అవినీతి, అధిక ధరలు, విద్వేషభావనలు, తీవ్ర నిరుద్యోగం వంటి సమస్యల నుంచి బయటపడేందుకు జరగాల్సిన కృషిని గూర్చి తెలిపే ఈ 'నయవంచన' పుస్తకం అందరూ చదవాల్సిన పుస్తకమని అన్నారు. ఈ సభలో వివిధ ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ రాంబాబు, బి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు బండ్లమిట్ట సెంటర్ కోటవీధిలో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి సతీమణి చందనరెడ్డి కుమార్తె నైనికరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న మహిళలతో కొద్ది సేపు ముచ్చటించారు. అనంతరం చందన రెడ్డి, నైనిక రెడ్డిని మహిళలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో షేక్ అస్సర్, ట్రైనర్ షేక్ మాలిన్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరా కలకలం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని టీడీపీ కార్యాలయం వద్ద శనివారం రాత్రి డ్రోన్ కెమెరా కలకలం రేపింది. వైసీపీకి చెందిన నాయకులు డ్రోన్ కెమెరాను కార్యాలయంలోకి పంపించి అక్కడ నాయకులు చేస్తున్న కదలికలు పరిశీలించేందుకు ప్రయత్నాలు చేసినట్లు టీడీపీ నాయకులు ఆరోపించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపిని గెలిపించుకునేందుకు సిద్ధం

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైసిపి అరాచక పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని, ఆయనతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి, అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు లభిస్తాయని అన్నారు. గత ఎన్నికలలో చీరాల ప్రజలు నమ్మి టిడిపిలో ఉన్న కరణం బలరామకృష్ణమూర్తికి పట్టం కడితే ఆయన తన స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారి కుమారుడికి వైసీపీ సీటు తెచ్చుకొని పోటీ చేయిస్తున్నారని అన్నారు. అలాంటి వ్యక్తులను ఓడించి బుద్ధి చెప్పాలని అన్నారు. మరో వ్యక్తి ఆమంచి కృష్ణ మోహన్ తాను ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఎవరికీ అర్థం కాదని అన్నారు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : ఒంగోలు
O.S. 862/2023

బైరపునేని తిరుపతిరావు ...వాది
మరియు
దూదల రమేష్ ...ప్రతివాది

To,
దూదల రమేష్, తండ్రి పుల్లయ్య,
వాసేపల్లిపాడు గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల దావాలో మీ హాజరు నిమిత్తం అనేక పర్యాయములు నోటీసులు కోర్టు పంపినప్పటికి మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కోర్టువారి ఉత్తర్వుల మేరకు తేది: 16-05-2024న ఉదయం 10.30 లకు శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షంలో విచారింపబడునని తెలియచేయడమైనది.

"కోర్టు వారి ఉత్తర్వుల మేరకు"
ఒంగోలు **ఇట్లు**
తేది: 04.05.2024 **ఆళ్ళ హరిబాబు**
ఆళ్ళ రవిచంద్ర
వాది తరపున న్యాయవాదులు
సెల్: 9848510650, 888623750

బహిరంగ ప్రకటన

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, రాజీవ్ నగర్, డోర్.నెం. 8/217/101 నివాసి అయిన బోయపల్లి చింతారెడ్డి గారి కుమారుడు వెంకటరమణారెడ్డి అను నేను యావన్మంది ప్రజానీకానికి తెలియజేయు నదేమనగా

నేను ప్రకాశం జిల్లా ఒంగోలు మండలం నంసిపుర అగ్రహారం గ్రామ పంచాయితీలో చేరిన ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని ఒంగోలు టౌన్, సీతారామపురం వాస్తవ్యులు పాలడుగు విజయకుమారి మరియు కొల్లి లక్ష్మీనారాయణ అను వారలనుండి తేది: 04-05-2010న డాక్యుమెంట్ నెం: 7235/2010 ద్వారా రిజిస్టర్ పొంది యున్నాను. సదరు షెడ్యూలు ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంటు నెంబర్లు (1) 9892/2007, (2) 9891/2007, (3) 9888/2007, (4) 9893/2007 తేది. 5-11-2007 SRO ఒంగోలు.

నేను ఆటోలో ఒంగోలు ఆర్.టి.సి. బస్టాండ్ నుండి కోర్టు సెంటర్‌కు లాయరు గారిని కలిసే నిమిత్తం వచ్చుచుండగా ఆటోనుండి పడిపోయినవి. దరిమిలా వెదికిననూ దొరకలేదు. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరికైననూ దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

ఒంగోలు **బోయపల్లి వెంకటరమణారెడ్డి,**
తేది: 27/4/24 **S/o. చింతారెడ్డి,**
రాజీవ్‌నగర్, డోర్ నెం: 8/217/10
ఒంగోలు - 523001

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెం: 32/2022

దొనపాటి రాజశేఖరరెడ్డి ...వాది
వర్సెస్
దొనపాటి ప్రతాప్‌రెడ్డి మరియు 12 మంది ఇతరులు ...ప్రతివాదులు

టు,
1) అన్నలదాసు ఓబులేసు (డి4)
తండ్రి: బాలనరసింహులు, మోటార్స్ రిపేర్ షాప్
నివాసం: దొనపాటి రంగారెడ్డి కాంప్లెక్స్
రాచర్ల పోస్టు మరియు మండలం, ప్రకాశం జిల్లా.
2) సుగ్రీవ మోహన్ (డి8)
తండ్రి: సత్యనారాయణ, కిరాణా షాప్,
నివాసం: దొనపాటి రంగారెడ్డి కాంప్లెక్స్
రాచర్ల పోస్టు అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన దావా నెంబరులో వాది, ప్రతివాదులపైన కోర్టులో దావా వేసి దావా సమన్లు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములుపంపిననూ పైన తెలిపిన ప్రతివాదులైన 4, 8 వార్లు కోర్టు సమన్లు తీసుకొనక కోర్టుకు రానందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈపేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కోర్టు వారు వాయిదా తేది: 08-05-2024న వేసియున్నారు. కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీరు తేది: 08-05-2024 ఉదయం 10:30 గంటలకు మీరు గానీ, మీ తరపు అడ్వకేట్ వారు కానీ కోర్టులో హాజరై మీకున్న అభ్యంతరములను కోర్టు ఎదుట తెలియపరచగలరు. మీరు అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షమందు కోర్టు వారు వాదికి అనుకూలంగా ఉత్తర్వులు పాలించగలరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
నామా సుబ్బారావు
వాది తరపు అడ్వకేట్,
మార్కాపురం, ప్రకాశం జిల్లా.

ఎదురెదురుగా ఢీకొన్న ఆర్‌టిసి బస్సులు

- ఒకరు మృతి, 9 మందికి గాయాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆర్‌టిసి బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని చింతల, తుమ్మల బయలు గిరిజన గూడేల మధ్యన ఆదివారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... నరసారావుపేటకు డిపోకు ఆర్‌టిసి బస్సు శ్రీశైలం వెళ్తుంది. అదేసమయంలో మంగళగిరి డిపోకు చెందిన మరో బస్సు శ్రీశైలం నుంచి మంగళగిరి వెళ్తుంది. ఘటనా స్థలం వద్ద రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో నరసారావుపేట బస్సులో ప్రయాణిస్తున్న గుంటూరుకు చెందిన రాజారావు(69)కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి

మృతి చెందిన రాజారావు

గాయపడిన అలీం

చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. మంగళగిరి డిపో బస్సు డ్రైవర్ అలీంకు గాయాలయ్యాయి. రెండు బస్సుల్లో ప్రయాణిస్తున్న మమత, నాగేశ్వరరావు, తులసి, అన్నపూర్ణ, రాజు ,రాజారావు, రమణారెడ్డి గాయపడ్డారు. క్షతగాత్రులను పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఘాట్ రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచి పోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు : అక్రమంగా మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 98 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ సైదుబాబు ఆదివారం తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం... ముగ్గురు వ్యక్తులు 98 మద్యం బాటిళ్లను తీసుకొని వెళ్తున్నారు. పామూరులోని నెల్లూరు రోడ్డు వద్ద పోలీసులు వారి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 98 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

కనిగిరి : ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని మండల పరిధిలోని బొంత వారి పల్లికి చెందిన దుగ్గా సరళా రెడ్డి తెలిపారు. సరళారెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కనిగిరి పట్టణంలోని వాసవీ వృద్ధాశ్రమంలో వృద్ధులకుఅన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఏటా తన భర్త వర్ధంతిని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు రంగనాయకులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కోరారు. మండల పరిధిలోని కోవిలంపాడులో గ్రామస్తులతో ఆదివారం ముఖా ముఖి నిర్వహించాడు. ఈ సందర్భంగా పంచాయతీలోని ప్రజల మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కదిరి బాబూరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. ఈనెల 13న నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేగా దద్దాల నారాయణ యాదవ్, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కొనసాగుతుందన్న విషయాన్ని ప్రతి ముస్లిం సోదరుడు గుర్తుంచుకుని వైసీపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు.అనంతరం కదిరి

మాట్లాడుతున్న కదిరి బాబూరావు

బాబూరావు, కదిరి పార్థసారధిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి షేక్ ఖాదర్బీ బుజ్జి, గోను చంద్రశేఖర రెడ్డి, ఉప సర్పంచి తీకెనం బాబూరావు, మాజీ ఎంపిటిసిలు మునగల వెంకటనారాయణ రెడ్డి, మూరం కాశిరెడ్డి, కాశీంపీరా, అంకయ్య యాదవ్, ఎలికా బుజ్జి యాదవ్, బలభద్ర ప్రభాకర్, షేక్ ఖాదర్ బాషా, ఎస్‌ఆర్ నాగూర్బి, బలభద్ర ప్రసాద్, గొల్లపల్లి పౌలు, గొల్లపల్లి యోహన్, మేక ఏసు దానం, మహిళలు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బత్తుల సుప్రజా రెడ్డి

పాకలలో సుప్రజారెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల గ్రామంలో ఎపిఎస్ ఆర్‌టిసి జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజా రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి కొండపి నియోజక వర్గఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్, వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వైసిపితోనే గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవరపు కష్టారెడ్డి, గొల్లమూడి అశోక్ రెడ్డి, బల్లెల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి- కనిగిరి

ఆర్‌టిసి కండక్టర్, దళిత నాయకుడు చాట్ల ప్రసాద్ రావు వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహహస్తం ఆధ్వర్యంలో ప్రసాదరావు కుమారుడు హిమవర్ధన్ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులు, యాచకులకు, మతిస్థిమితం లేనివారికి, 12 సంవత్సరాల క్రితం ప్రమాదంలో వెన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమైన లింగారెడ్డిపల్లి నివాసి సీమోను కుటుంబానికి నిత్యవసర వస్తువులు, బ్రెడ్లు అందజేశారు. భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా హిమవర్ధన్ మాట్లాడుతూ తన తండ్రి ప్రసాదరావు వత్తి పట్ల, సమాజం పట్ల అంకిత భావంతో పనిచేసినట్లు తెలిపారు. దళిత బహుజనులు పేద ప్రజలకోసం ఆలోచించే వారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు బంధువులకు బ్రెడ్లు, భోజన వసతి కల్పించడం అభినందనీయమన్నారు. స్నేహహస్తం అధ్యక్షుడు సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రసాద్ రావు వర్ధంతి సందర్భంగా పేదలకు ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడు స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ హస్తం ట్రస్టు ప్రతినిధి సుధీర్ బాబు,ప్రభుత్వ వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్లకు గాయాలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు సర్వేయర్లకు గాలయ్యాయి. ఈ ఘటన అనంతపూరు - అమరావతి జాతీయ రహదారిపై గిద్దలూరు సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కంభం మండలానికి చెందిన సర్వేయర్లు నాగార్జునరెడ్డి, కాశిరెడ్డి, వినయ్ గాయపడ్డారు. అందిన వివరాల ప్రకారం.. క్షతగాత్రులు ఎన్నికల విధుల నిర్వహణ నిమిత్తం కంభం నుంచి గిద్దలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి బైకుపై వస్తున్నారు. గిద్దలూరు పట్టణం సమీపంలోని చాణిక్య స్కూల్ వద్ద ప్రమాదానికి గురయ్యాడు. కాంక్రీంటు మిక్సింగ్ మిషన్ మినీ లారీ నుండి విడిపోయి సర్వేయర్లు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన్ని ఢీకొంది. దీంతో బైకు అదుపు తప్పింది. దీంతో నాగార్జున రెడ్డి, వినయ్, కాశిరెడ్డికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గిద్దలూరు తహశీల్దారు సిద్ధార్థ , కంభం తహశీల్దారు రామయ్య వైద్యశాలలో క్షతగాత్రులను పరామర్శించారు.

డాక్యుమెంట్ పోయినది

నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన తన్నీరు రాధమ్మ భర్త తన్నీరు కొండయ్యకు చెందిన ప్రకాశం జిల్లా శింగరాయకొండ సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో సర్వే నంబరు 605/సి ఎ.0-05 సెంటు ఇంటి స స్థలానికి సంబంధించిన నంబరు: 1045/1991 మరియు 1046/1991 తేదీ 22.08.1991న రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ ఇంటి వద్ద నుంచి శింగరాయకొండ వెళ్లుచుండగా మార్గ మధ్యంలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచ వలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు

తన్నీరు రాధమ్మ

భర్త తన్నీరు కొండయ్య

ఆత్మకూరు, ఉలవపాడు మండలం

నెల్లూరు జిల్లా,

సెల్ నంబరు 8121252035

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Others. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BALAJI YADAM,**
H.No: 10-9-29-2, VNR STREET,
PERALA,CHIRALA(M)BAPATLA (DIST)

Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESSPARTY**

Name of the Election : **General Elections of Legislative Asseembly, Andhra Pradesh State-2024**

Name of the Constituency : **104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.**

I, Sri. BALAJI YADAM S/O CHINAROSAIAH YADAM (Late), a candidate for the above mentioned election, declare for public information and following details about my criminal antecedents..

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Addl JCJ, Court, Chirala	FIR.No. 224/2020 Chirala-1 TOWN P.S.	FOR APPERENCE	188,269,270 r/w 34 IPC Violated the promulgated orders of Government in view of covid-2019 and caused to spreading dangerous Virus.

Sd./- **(BALAJI YADAM)**
104-PARCHUR ASSEMBLY CONSTUENCY, ANDHRA PRADESH.

పండ్లు పంపిణీ చేస్తున్న మారంవెంకారెడ్డి.డాక్టర్ జవహర్

రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ , వైసిపి అద్దంకి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి తల్లి మారం చిన్నమ్మి ఐదవ వర్ధంతి సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారం వెంకారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సభకు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంత్రి మేరుగునాగార్జున మారం చిన్నమ్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక జవహర్ ఆసుపత్రి,ప్రభుత్వ ఆసుపత్రిలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు ఓబులరెడ్డి,పి. గంగయ్య, వైస్ఎంపిపి జె.శ్రీనివాసరావు, పోకూరి రామకృష్ణారెడ్డి, కోటారాములు, జి.సుందరరామిరెడ్డి,సోమా శేషాద్రి, గంగయ్య, అశోక్ కుమార్, ఎస్కె.బాషా, శేఖరరెడ్డి, గోగినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈవిఎంల ర్యాండమైజేషన్ పూర్తి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు లోక్‌సభ ఎన్నికలలో వినియోగించే ఈవిఎంలకు రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ ఆదివారం నిర్వహించారు. జిల్లాకు వచ్చిన ఎన్నికల సాధారణ పరిశీలకులు అరవింద్ కుమార్ చౌరాసియా, మయూర్ కె.మెహతాలతో కలసి ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రకాశం భవనంలో ర్యాండమైజేషన్ చేశారు. ఒంగోలు లోక్‌సభకు 15 కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తుండటంతో రెండో బ్యాలెట్ యూనిట్‌ను కూడా వినియోగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో బెంగళూరు నుంచి వచ్చిన అదనపు బ్యాలెట్ యూనిట్లను శుక్ర, శనివారాలలో మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములలో అధికారులు ఎఫ్ఎల్‌సి నిర్వహించారు. అనంతరం శనివారం రాత్రి రాజకీయ ప్రాతినిధుల సమక్షంలో మొదటి విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమయంలో వీటిని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. తదుపరి చర్యలలో భాగంగా నియోజకవర్గ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంలను తరలించేందుకు రెండో విడత ర్యాండమైజేషన్ ఆదివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు అధికారులు అందజేశారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి డి.క్రాంతికుమార్, బిజెపి ప్రతినిధి జి.రాజశేఖర్, అభ్యర్థులు కోటా సూర్యతేజ, సింగమనేని శ్రీకాంత్, దేవిరెడ్డి బాలాంజనేయులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -మద్దిపాడు

పెదకాకానిలోని శంకర్ కంటి ఆసుపత్రి, గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మద్దిపాడులోని శ్రీ నారాయణ హైస్కూల్‌లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ సురేష్ మాట్లాడుతూ వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఒంగోలు ప్రెసిడెంట్ చుండూరు కిషోర్, సెక్రటరీ కోగంటి గోపాలకృష్ణ, నాదెండ్ల శ్రీనివాసరావు, బండారు లక్ష్మీ నారాయణ, శ్రీరామమూర్తి , శ్రీధర్, విజయ్, వైద్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

వైసిపి సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-మద్దిపాడు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు, సీతారాంపురం, నేలటూరి వారిపాలెం, లింగంగుంట, పెద్దకొత్తపల్లి, నేలటూరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగార్జున ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. లేకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు

ప్రచారం నిర్వహిస్తున్న మేరుగ నాగార్జున

తేళ్ల పుల్లారావు, వైసిపి నాయకులు మేకల కష్ణారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మేకల పద్మావతి, బొమ్మిరెడ్డి లక్ష్మారెడ్డి, చిన్న మోహన్ రెడ్డి, తొట్టెంపూడి పెదనాగయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి తనయుడు ప్రచారం

మండల పరిధిలోని కీర్తిపాడు, రాచవారిపాలెం గ్రామాల్లో బాపట్ల పార్లమెంట్ యువజన విభాగం అధ్యక్షుడు, మంత్రి మేరుగ నాగార్జున తనయుడు డాక్టర్ మేరుగు చందన్ నాగ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సంక్షేమం, అభివద్ధి రెండు కళ్లుగా భావించి సంక్షేమ పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి మేరుగ నాగార్జున తెలిపారు. మండల పరిధిలోని పోతవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. తనను ఆదరిస్తే నియోజకవర్గ అభివద్ధి కషిచేస్తానన్నారు ఎమ్మెల్యేగా తనను, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, సర్పంచి శీలం రేణుక, నలమలపు కష్టారెడ్డి, శీలం సురేష్ కొండేటి సురేష్ ,కోటిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరిస్తే.. అభివృద్ధి చేస్తా : బిఎన్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

తనను ఆదరిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని టిడిపి సంతనూతల పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్. విజయకుమార్ తెలిపారు. మండల పరిధిలోని చదలవాడ గ్రామ అంబేద్కర్ కాలనీలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా విజయకుమార్ ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గత 15 సంవత్స రాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా తనను, బాపట్ల ఎంపీగా కష్ణప్రసాద్ ఆశీర్వాదించాలని ఆయన కోరారు. పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయకుడు సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆ పథకాలతో అందరికీ లబ్ధి చేకూరు తుందని తెలిపారు. అదేవిధంగా ఉప్పుగుండూరులోని 11,12వార్డుల్లో

ప్రచారం నిర్వహిస్తున్న విజయకుమార్

ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామిని బాల, టిడిపి రాష్ట్ర సెక్రటరీ ఆడక స్వాములు ,టిడిపి, జనసేన మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ ,భూపతి మురళి ,మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్ ,మండల ఉపాధ్యక్షుడు పీకా బైరాగి , యూనిట్ ఇన్‌ఛార్జి నెప్పలి శివ, ఎంపీటీసీ పమిడిముక్కల శివ కష్ణ , నాయకులు దాసరి సురేష్, దేవరపల్లి సురేష్ , గుమ్మా వేణు ,సుజాత ,ధనుష్, సాయి చరణ్ , ఉప్పు గుండూరు, కాట్రగడ్డ చంద్రబాబు, కనగాల శ్రీను, జె.వెంకటసుబ్బయ్య, పెంట్యాల శ్రీను పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమ పథకాలు

దద్దాల నారాయణ యాదవ్

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వైసిపి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డి పల్లి, పెద్ద గొల్లపల్లి, హనుమంతాపురం, ఉమ్మనపల్లి, నందనవనం, పంచాయతీలలో ఆదివారం ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, వైసిపి ఆస్ట్రేలియా విభాగం కన్వీనర్ చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి గాయం సావిత్రి,మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్

ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కస్తాల బాలాజీ, నందనవనం ఎంపిటిసి సూరిశెట్టి నారాయణస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, వైస్ ఎంపిపిలు రుద్రపాటి శోభ,బెంజిమెన్, సర్పంచి భవనం కష్టారెడ్డి, ఎంపిటిసి తాని గుండాల తిరుపతిరెడ్డి, సర్పంచి సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, వైస్ సర్పంచి వెంకట్ రెడ్డి, మద్ది తిరుపతయ్య, సర్పంచి కత్తి రాజారావు, గురు ప్రసాదు, ఆదినారాయణరెడ్డి, వెంకీ, మాజీ సర్పంచులు పిచ్చిరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో ప్రయోజనం : దామచర్ల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు కలుగు తుందని టిడిపి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంగోలు నగరంలోని 2, 3, 4 డివిజన్లలో ఆదివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సిఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్‌రావు

అభివద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ యానం చిన్న యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, బొల్లినేని వాసుకృష్ణ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

లక్ష్మినారాయణకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

లయన్స్ 316 వైస్ గవర్నర్‌గా ఎన్నికైన ఆర్. లక్ష్మీనారాయణ సేవలు అభినందనీయమని లయన్స్ గవర్నర్ ఎం. కృపానందం పేర్కొన్నారు. ఇటీవల గుంటూరు జిల్లా పొన్నూరులో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మినారాయణను వైస్ గవర్నర్‌గా ఎన్నుకున్నారు. అందులో భాగంగా స్థానిక జెఅండ్ఎం ఫంక్షన్‌హాలులో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు డాక్టర్ బి.జవహర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. చీమకుర్తి లయన్స్‌క్లబ్ నుంచి గతంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, విజయ కుమార్‌రెడ్డి గవర్నర్లుగా పని చేశారన్నారు. టిటిడి బోర్డు డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌లు

లక్ష్మినారాయణ దంపతులను అభినందిస్తున్న నాయకులు

అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం వైస్ గవర్నర్ లక్ష్మినారాయణ దంపతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ మోహనరావు, విజయకుమార్‌రెడ్డి, శరత్‌బాబు, కోటా శ్రీనివాసరావు, వెంకట సుబ్బయ్య, చలువాది బదరినారాయణ, నూనె అనుదీప్, నూనె వంశీకృష్ణ, చలువాది పార్థసారధి, నూనే హేమసుందరరావు, వడ్డికాసులు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో దళిత నేతలు

దళిత నేతల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- సంతమాగులూరు

రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు ఆదివారం మండలంలోని పాత మాగులూరు, కామేపల్లి, వెల్లలచెరువు గ్రామాల్లోని దళిత కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. దళిత సంక్షేమానికి అమలులో ఉన్న 27 పథకాలను రద్దు చేసి వైసిపి ప్రభుత్వం దళితులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. టిడిపి అధికారానికి వస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి జె పంగులూరు ప్రధాన కార్యదర్శి ఉన్నం రవికుమార్, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, అమర్తపూడి చిన్న, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అమోస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పూనూరి రమేష్, పత్తిపాటి వీరయ్య, బాల యేసు, చింతపల్లి సునీల్, కుందా ఎలీషా పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సమావేశంలో కందదుల నారాయణరెడ్డి

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - పాదిలి

అధికారంలో ఉన్నా లేకున్నా ఆర్యవైశ్యులకు అండగా ఉంటున్నానని మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఆదివాం జరిగిన ఆత్మీయ సదస్సులో మాట్లాడారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. టిడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనను అంతం చేయకపోతే ప్రజలకు భవిష్యత్తు లేదన్నారు. ఎంఎల్ఎగా నారాయణరెడ్డిని, ఒంగోలు ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులురెడ్డి, ముల్లా ఖుర్దూష్, సోమిశెట్టి శ్రీదేవి, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి, దివ్వెల మురళి, ఒగ్గు వెంకట రామయ్య, ఎస్‌కె జిలాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బరిగల కోటేష్

దళితుల ముసుగులో మోసం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మతాన్ని అడ్డం పెట్టుకొని రూ.కోట్లు సంపాదించి వాటిని కాపాడుకునేందుకు అధికారం కోసం వెంపర్లాడి అధికారం చేపట్టాక దానిని విస్మరించిన వ్యక్తులు జెడ్‌పి చైర్పర్సన్ కత్తెర హీని క్రిస్టినా, ఆమె భర్త కత్తెర సురేష్ అని వైసిపి నాయకులు బరిగల కోటేష్ ఆరోపించారు. స్థానిక బౌద్ధ స్తూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత జాతిగా చెప్పుకుంటున్న వీరు దళితులను మోసం చేశారని ఆరోపించారు. తాను వైఎస్ రాజశేఖరరెడ్డి అభిమానిగా అతని కొడుకు జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కొనసాగింపుకు మరోసారి గెలిపించాలని కోరారు. కత్తెర సురేష్‌ను ప్రజలు నమ్మవద్దని కోరారు.

అభివృద్ధికి సమర్థవంతమైన ప్రణాళిక

- పోటీలో ఉన్న ఎంఎల్ఎ అభ్యర్థుల భరోసా
- పౌర సమాఖ్య ఆధ్వర్యంలో చర్చా వేదిక

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల అభివృద్ధికి సమర్థవంతమైన ప్రణాళిక అవసరమనే అభిప్రాయాన్ని బాపట్ల అసెంబ్లీ పోటీలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు పేర్కొన్నారు. బాపట్ల పౌర సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలోని ఎకో హౌస్‌లో అసెంబ్లీ అభ్యర్థుల ముఖాముఖి ఆదివారం నిర్వహించారు. వైసీపీ, టిడిపి, బీఎస్పీ, సమాజవాది పార్టీ అభ్యర్థులు హాజరయ్యారు. బాపట్ల అభివృద్ధికి కంకణ బద్ధులవుతామని అభ్యర్థులు భరోసా ఇచ్చారు. ఎవరు గెలిచినా ప్రజా అవసరాలకే పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అభ్యర్థులంతా ఒక ఏకాభిప్రాయంతో వేదిక పంచుకున్నారు. బాపట్ల అభివృద్ధిపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బాపట్ల చరిత్ర పుటల్లో ఒక సుస్థిర స్థానం ఉంది. వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎంఎల్ఎ కోన రఘుపతి 3వసారి పోటీ చేస్తున్నారు. టిడిపి నుండి తొలిసారిగా వేగేశన నరేంద్ర వర్మ పోటీలో నిలిచారు. సమాజ్ వాది పార్టీ నుండి గొర్ల శ్రీనివాసరావు, బిఎస్‌పి నుండి గుదే రాజారావుతో పాటు అనేకమంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. నల్లమడ అభివృద్ధికి ఒక సమర్థవంతమైన ఆలోచన విధానం అవసరమని పేర్కొన్నారు. నల్లమడపై ఐదు దశాబ్దాలుగా జరుగుతున్న పోరాటాలు వ్యవసాయ రంగంలో ఆటుపోట్లు ఎదుర్కొంటున్న రైతాంగానికి వెసులుబాటు కల్పించలేకపోయాయని అన్నారు. వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా బాపట్ల ప్రాంతంలో రైతాంగానికి పూర్తిస్థాయి చేయూత ఇవ్వాలని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. వైసిపి అభ్యర్థి కోన రఘుపతి మాట్లాడుతూ నల్లమడ అభివృద్ధి విషయాన్నీ ప్రధాన అంశంగా గుర్తిస్తామని వెల్లడించారు. సూర్యలంక తీరాన్ని అద్భుత మణిహారంగా తీర్చిదిద్దుతామని అన్నారు. టిడిపి అభ్యర్థి నరేంద్ర వర్మ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని నమ్ముకున్న రైతాంగానికి నిర్మాణాత్మకమైన సహకారం అవసరమని అన్నారు. తాగునీరు, సాగునీరుపై అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. బిఎస్‌పి, ఎస్‌పి అభ్యర్థులు రాజారావు, శ్రీనివాసరావు వివిధ అంశాలపై మాట్లాడారు. పౌర సమాఖ్య నిర్వాహకులు బి శరత్ బోస్, పిసి సాయిబాబు, విజయ్ కుమార్, జి వెంకటేశ్వరరావు, జి రమాదేవి, పి ఆశా మాధవి పాల్గొన్నారు.

ఒకే వేదికపై వైసిపి, టిడిపి, బిఎస్పి, ఎస్‌పి అభ్యర్థులు

పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు నిరీక్షణ

ప్రజాశక్తి - వేమూరు

ఎపిఒలుగా నియమితులైన వారికి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఆదివారం జరిగాయి. అంగనవాడి వర్కర్లు, సచివాలయ సిబ్బందితో పాటు మరికొందరికి ఎన్నికల విధులు కేటాయించారు. వీరందరికీ పోస్టల్ బ్యాలెట్లు అందజేశారు. నియోజకవర్గంలో 749మంది ఓటర్లు ఉండగా వీరికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఓటింగ్ నిర్వహించారు. దీనికిగాను పత్రాలు పూరించేందుకు ఒక్కొక్కరికి అరగంట నుండి గంట వరకు సమయం పట్టింది. దీంతో ఓటింగ్ తీవ్ర జాప్యం జరిగింది. భట్టిప్రోలులో 300పైగా ఓటర్లు ఉన్నారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటింగ్ ప్రక్రియకు సమయం ఉన్నప్పటికీ లోపలికి అనుమతించిన వారి ఓట్లు పూర్తయ్యే వరకు అవకాశం ఇవ్వక తప్పలేదు.

బాపట్ల : స్థానిక మునిసిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంలో ఏటువంటి అవంతరాలు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించినట్లు రిటర్నింగ్ అధికారి చామకూరి శ్రీధర్ తెలిపారు. 837 పోస్టల్ బ్యాలెట్లకు గాను 767పోస్టల్ బ్యాలెట్లు పోలైనట్లు తెలిపారు. ఎండ తీవ్రతకు తక్షణ వైద్య సదుపాయాలు కల్పించేందుకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిఎస్‌పి మురళీకృష్ణ పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలను ఉప రిటర్నింగ్ అధికారి శ్రావణ్ కుమార్, తహసల్దార్ స్ఫూర్తి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పర్యవేక్షించారు.

పర్యవేక్షిస్తున్న డిఎస్‌పి మురళీకృష్ణ

సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తున్న రావూరి రమేష్ బాబు

సూపర్ సిక్స్‌తో మహిళలకు మేలు

ప్రజాశక్తి - పంగులూరు

టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళలు ఎంతో అభివృద్ధి చెందుతారని టిడిపి మండల అధ్యక్షులు రావూరి రమేష్ బాబు అన్నారు. మండలంలో టిడిపి ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని అన్నారు. ఈ పాలన మరో వారం రోజుల్లో ముగిసిపోతుందని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఏర్పడే ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ప్రాధాన్యత సంతరించుకుంటాయని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం వంటి పథకాలు ఎంతో అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎల్ఎగా గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎంపిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి గ్రామ అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), తాళ్లూరి రామాంజనేయులు, గల్లా శ్రీనివాసరావు, గల్లా సుబ్బారావు, మిడిదొడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి

ప్రజాశక్తి - పాదిలి

రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే టిడిపిని గెలిపించాలని మాజీ జెడ్పిటిసి కాటు వెంకటనారాయణ బాబు (పెద్దబాబు) కోరారు. నగర పంచాయతీలోని కాటూరివారిపాలెం గ్రామంలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయులు కందుల విగ్నేష్‌రెడ్డి, కందుల రోహిత్‌రెడ్డి ఆయనతో పాటు ప్రచారంలో మాట్లాడారు. ఎంఎల్ఎగా కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ సర్పంచ్ కాటూరి నారాయణరావు, టిడిపి పట్టణ నాయకులు, కాటూరివారిపాలెం నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన న్యాయవాది పాల్ ప్రసాద్

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు సమక్షంలో మండలంలోని జంపని గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది జంపని పాల్ ప్రసాదు ఆదివారం టిడిపిలో చేరారు. ఆయనకు ఆనందబాబు టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు తన అనుచరులు కూడా టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. అభివృద్ధి, సంక్షేమ పాలనకు చంద్రబాబును సిఎంగా ఎన్నుకోవాలని కోరారు. రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. నిరుద్యోగం పెరిగిపోయింది అన్నారు. వీట న్నిటి దృష్ట్యా చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమ వుతుందనే దృక్పథంతో టిడిపిలో చేరినట్లు తెలిపారు.

ఇంకొల్లు స్తూపం సెంటర్లో ర్యాలీగా మహిళలు

తెలుగు మహిళల ర్యాలీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

తెలుగు మహిళ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. టిడిపికి ఓటేయాలని నినాదాలు చేశారు. రాజధానిని కాపాడాలని, మహిళా సాధికారత తోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ఎంఎల్ఎగా ఏలూరు సాంబశివరావు, బాపట్ల ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు రాయపాటి సంధ్య, మహిళా మండలి అధ్యక్షురాలు కె అనంతలక్ష్మి, కందిమల్ల మాధవి, జాగర్లమూడి కవిత, కొల్లూరి రాధ, మాధవి, శ్రీదేవి, బండ్ల ధనమ్మ, రావి మాధవి, నీలిమ, అరుణ, జె సంధ్య పాల్గొన్నారు.

పాదిలిలో ఎన్నికల ప్రచారంలో టిడిపి నాయకులు

టిడిపి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - పాదిలి

పట్టణంలో టిడిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక విశ్వనాధపురం మొదటి లైన్లో మాజీ జడ్పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు ఆధ్వర్యంలో కందుల నారాయణరెడ్డి సోదరి లక్ష్మి, టిడిపి నాయకులు ప్రచారం చేశారు. మార్కాపురం ఎంఎల్ఎగా కందుల నారాయణరెడ్డి, ఒంగోలు ఎంపిగా మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆవులూరి యలమంద, సామంతపూడి నాగేశ్వరరావు, ఎస్ఎం భాష, సయ్యద్ ఇమామ్ సాహెబ్, కెకె మిట్ట మాజీ జెడ్పిటిసి వేల్పుల వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ నాయకులు ఎస్‌కె మస్తాన్ వలి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

వైసిపి ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - పాదిలి

పట్టణంలోని 11వ వార్డులో బూత్ కన్వినర్ మందలపు శ్రీనివాసరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మార్కాపురం ఎంఎల్ఎగా అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టణంలోని ఎన్జీఓ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగన్ పథకాలను వివరించారు.

వడదెబ్బతో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - పాదిలి

పట్టణంలోని గుద్దేటివారివీధిలో నివాసం ఉంటున్న కోడే సామ్రాజ్యం (70) గత రెండు రోజులుగా తీవ్ర ఉక్కపోతతో బాధపడుతూ వడదెబ్బ బారిన పడింది. కుటుంబ సభ్యులు శనివారం చికిత్స చేయించినప్పటికీ కోలుకోకపోవడంతో ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆదివారం సెలవు కావడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

సార్వత్రిక సమరం

ఎన్నికల ప్రచారంలో అశోక్ బాబు

వైసిపి అభ్యర్థి ప్రచార ముమ్మరం

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం గోవాడ, పాంచాలవరం గ్రామాల్లో వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక బాబు ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో మరోసారి వైసిపి జెండా ఎగురుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. వైసీపీని ప్రజలంతా ఆదరిస్తున్నారని అన్నారు. రాను ఎన్నికల్లో వైసిపి అధికారం చేపట్టేవరకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో రాంబాబు కోడలు అనూష్

రాంబాబు కోడలు అనూష ప్రచారం

ప్రజాశక్తి - మార్కాపురం

అందరినీ ఆదరించి ఆదుకునే మంచి మనసున్న వైసీపీ అభ్యర్థి అన్న వెంకట రాంబాబును గెలిపించాలని ఆయన కోడలు అనూష పట్టణంలోని 26వ వార్డులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైసిపి పదకాలను వివరించారు. ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంఎల్ఎగా అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. ఆమెతోపాటు డాక్టర్ చవళ్లి కనకదుర్గ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అన్నా రాంబాబు

ఆదరించండి. అభివృద్ధి చేస్తా

వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా రాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం

పచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు చెప్పారు. తనతో పాటు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని కోరారు. మండలం లోని కొండేపల్లి, రామచంద్రపురం, నాయుడుపల్లి గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయా లకు రాకముందు నుంచే తాను సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ఇక్కడ ఎంఎల్ఎ గా పోటీ చేసే అవకాశం సిఎం జగన్ మోహన్ రెడ్డి అవ కాశం కల్పించారని అన్నారు. మనందరి ఆరోగ్యం బాగుండా లనే లక్ష్యంతో రాయవరం సమీపంలో రూ.475కోట్లతో వైద్య కళాశాల నిర్మాణం చేపట్టారని అన్నారు. సచివాలయ వ్యవస్థతో ఇంటి దగ్గరికి పరిపాలన చేర్చారని అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ వెలిగొండ పనులు ప్రారంభించి 70శాతం పూర్తి చేశారని అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇటీవలే మిగిలిన పనులు పూర్తి చేసి జాతికి అంకితం చేశారని అన్నారు. కులం, మతం, పార్టీ చూడకుండా సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ జంకే వెంకటరెడ్డి, మాజీ ఎంఎల్ఎ కెపి సోదరుడు కుందూరు వెంకటరెడ్డి, ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, జడ్పిటిసి నారు బాపన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని బ్రష్టు పట్టించిన వైసీపీ

ఎన్నికల ప్రచారంలో ఎంఎల్ఎ

ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్, ఇంకొల్లు రూరల్

వైసిపి పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. మార్టూరు జనార్ధన కాలని, ఇంకొల్లు మండలంలోని నక్కలపాలెం, నాగండ్ల, సూదివారిపాలెం, ఇడుపులపాడు, పూసపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేసి అవస్థలకు గురిచేసిన జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసిపి అరాచకాలతో పరిశ్రమలన్నీ పారిపోయాయని అన్నారు. యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వమే పరిశ్రమలను తరిమేసిందన్నారు. అనేక ఆశలు, ఆకాంక్ష లతో పట్టుదలతో చదివిన యువత ఉద్యోగ, ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్దిష్టమైన ప్రణాళిక, ముందు చూపుతో ఉండాల్సిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి యువత ఆశలను చిదిమేసిందని అన్నారు. గత ఐదేళ్ల రాష్ట్రంలో సహజ వనరులను కొల్లగొట్టారని అన్నారు.

ఎంఎల్ఎ ఏలూరికి ఘన స్వాగతం పలికిన మహిళలు

రైతన్నలను ఆదుకోవలసిన ప్రభుత్వం సబ్సిడీ పథకాలను ఎత్తివేసి తీవ్రంగా నష్టపరిచిందన్నారు. నీటి వనరులను సరైన ప్రణాళిక ప్రకారం పంపిణీ చేయాల్సిన ప్రభుత్వం సరైన వాటర్ మేనేజ్మెంట్ నోటిఫికేషన్ ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. ప్రజల ఆస్తుల్ని కొల్లగొట్టడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చాడని మండిపడ్డారు. యాక్ట్ వల్ల మన భూమి మనకు కాకుండా పోయే పరిస్థితి ఉందన్నారు. యానాదులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అర్హులందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి నిర్మాణం చేపడతామని చెప్పారు. సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం రానున్న ప్రభుత్వంలో చంద్రబాబు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. వైసిపి పాలనలో యానాదుల సంక్షేమం గాలికి వదిలేశాడని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో యానాది కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థిక బరోసా కల్పించామని అన్నారు. తాము అధికారానికి వస్తే రూ.4వేలు పెన్షన్ ఇస్తామని అన్నారు. చంద్రన్న బీమా రూ.10లక్షలు ఇస్తామని తెలిపారు. అమరావతిని, పోలవరం నిర్మాణం చేస్తామని అన్నారు. పేదలందరికీ రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎగా తనను, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో ఆయనకు పార్టీలకతీతంగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు.

మానవత్వం చాటుకున్న గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని శాంతి నగర్ వద్ద సంతమాగులూరు మండలం వెల్లల చెరువుకు చెందిన ఉపాధ్యాయులు వెల్లలచెరువు విష్ణుప్రియ, గుడే పద్మావతి ఇద్దరూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో పోస్టల్ ఓటు వినియోగిం చుకుని తిరుగు ప్రయాణంలో చక్రాయ పాలెం పంచాయతీలోని శాంతినగర్ వద్ద బైకును తప్పించబోయే క్రమంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో గాయపడ్డ సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ హుటాహుటిన తన వ్యక్తిగత సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. వారి కారులో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి ప్రథమ చికిత్స అందించారు. 8వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన మధ్యలోనే ఆపి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులు కేసర శ్రీనివాసరెడ్డి, వెల్లలచెరువు వెంకటేశ్వర్లు, సొలస మహాలక్ష్మి, చిన్నారులు గగన్, రుత్విక్‌లను పరామర్శించారు, వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

వైద్యశాల్లో క్షతగాత్రులను పరామర్శిస్తున్న గొట్టిపాటి

నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - బాపట్ల

టీడీపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ రాజు పట్టణంలో 4, 5, 6 వార్డుల్లో ఆదివారం విస్తృత ప్రచా రం నిర్వహించారు. స్థానిక కూరగాయల మార్కెట్లో, చాపల మార్కెట్లో ఆయన ప్రచారం చేశారు. టిడిపిని ఆదరిస్తే కూర గాయలు మార్కెట్‌ను మరింత తీర్చిదిద్దా నన్నారు. మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ వివరించారు. పట్టణంలో దోమల నివారణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారి స్తానన్నారు. ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి నామన శివన్నారాయణ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో నరేంద్ర వర్మ

వైసిపి నాయకుల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు విజయాన్ని కాంక్షిస్తూ భట్టిప్రోలు సర్పంచ్ ధారా రవికిరణ్మయి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్మో హన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో కరప త్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగటానికి మరో సారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. వైసిపి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్య క్రమంలో వైసీపీ నాయకులు టి వెంకటేశ్వరరావు, న్యాయవాది అబ్దుల్ రెహమాన్, చెన్నయ్య, గురు మహేష్ పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారంలో నాయకులు

టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - రేపల్లె

టిడిపితో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఎంఎల్ఎ అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఆయనకు ప్రజ లు అడుగడుగునా స్వాగతం పలి కారు. ఎనగరం మండలం పిటా వారిపాలెం, కారంకివారిపాలెం, సజ్జవారిపాలెం గ్రామాల్లో ఆయ నతో పాటు డాక్టర్ మంజుల, డాక్టర్ కమల ర్యాలీ నిర్వహించారు. టిడిపి కూటమి ఘన విజయం సాధించబోతోందని అన్నారు. ప్రజల్లోకి వెళుతుంటే బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. 2019లో జగన్మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ అని చెప్పి గెలి చారని విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలండర్, మెగా డీఎస్సీ ప్రకటించలేదని అన్నారు. జగన్ పాలనలో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపో యాయని ఆరోపించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి, ప్రజలకు జరిగిన అన్యాయాన్ని నెమరు వేసుకుని ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎన్నికలకు ముందు కరెంటు ఛార్జీలు తగ్గిస్తానని అధికారంలోకి వచ్చాక ఎనిమిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచారని అన్నారు. ఓటింగ్ రోజున గ్రామాలన్నీ ఏకం కావాలని, మన భవిష్యత్తు కోసం అందరు పని చేయాలన్నారు. టిడిపి పాలనలోనే దళితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. బిసిలు టీడీపీకి వెన్నెముకని అన్నారు. భవిష్యత్తులో టిడిపి అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో అనగాని సత్యప్రసాద్

పెన్షన్ ప్రారంభించిందే టిడిపి : గొట్టిపాటి

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని 8వ వార్డులో టిడిపి సూపర్ సిక్స్ పథకాలు వివరిస్తూ ఎంఎల్ఎ గొట్టిపాటి రవి కుమార్ ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఎం జగన్‌రెడ్డికి ప్రజలు ఏ నమ్మకంతో అధికారం ఇచ్చా రో ఆ నమ్మకాన్ని వమ్ము చేశాడని ఆరోపించారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని అన్నారు. పాదయాత్రలో అధికారమే లక్ష్యంగా వందలాది హామీలు ఇచ్చి అన్ని వర్గాలను మోసం చేశాడని అన్నారు. 99శాతం హామీలు నెరవేర్చానని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. ప్రజలను మరోసారి మోసం చేయడానికి జగన్‌రెడ్డి సిద్ధమయ్యాడని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆడ బిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని అన్నారు. డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తామని తెలిపారు. మెగా డీఎస్సీపై తొలిసంతకం చేస్తామని ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ కూటమి లక్ష్యమన్నారు. నిరుద్యోగులకు ప్రతినెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. ఎన్టీఆర్ పెన్షన్ ప్రారంభిస్తే చంద్రబాబు రూ.2వేలకు పెంచా రని అన్నారు. మళ్లీ తాము అధికారానికి వస్తే రూ.4వేల పింఛన్ ఇస్తామన్నారు. రూ.10లక్షల బీమా, బీసీ కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీపై రుణాలు టీడీపీ ఘనత అన్నారు. వేలాది మందికి విదేశీ విద్య అవకాశం కల్పించింది చంద్రబాబు అన్నారు. మే 13న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు.

వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతున్న గొట్టిపాటి

సార్వత్రిక సమరం

ప్రజలకు అందుబాటులో ఉంటా : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

పదవిలో ఉన్నా, లేకపోయినా బూచేపల్లి కుటుంబం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తుందని వైసిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని కొత్త రెడ్డిపాలెంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత 7వ వార్డు కౌన్సిలర్ ఆవులజ్యోతి శివారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినితో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తెలిపారు. దర్శి ఎమ్మెల్యేగా తనను, వైసిపి ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సోమా దుర్గారెడ్డి, మాజీ ఎంపిటిసి మేడం కోటిరెడ్డి, నాయకులు రామారెడ్డి, కష్టారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

వైసిపిలో చేరిక...

వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైసిపి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి సమక్షంలో ముండ్లమూరు మండలం ఉమామహేశ్వర పురానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. భాస్కర్‌రెడ్డి, శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అదేవిధంగా దొనకొండ మండలం చందవరం గ్రామానికి చెందిన పలువురు వైసిపిలో చేరారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా టిడిపి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి వ్యాపారులకు ఎప్పుడూ అండగా ఉంటుందని టిడిపి కూటమి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. టంగుటూరులో నియోజక వర్గస్థాయి ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, యువ నాయకుడు మాగుంట రాఘవరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు డుండి రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వ్యాపారులపై జెటాక్స్ విధించి వారి ఆర్థిక ఎదుగుదలకు అడ్డంకిగా మారారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యులపై దాడులకు తెగబడ్డ విషయం ప్రజలు గమనిస్తున్నారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు టిడిపి హయాంలో మంత్రి పదవి ఇచ్చినట్లు తెలిపారు. వ్యాపారస్తులపై దాడులు జరిగిన సమయంలో అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఒంగోలులో సుబ్బారావు గుప్తా అనే వ్యక్తిపై దాడి జరిగినప్పుడు మొట్ట మొదట టిడిపి ఖండించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, తాతా ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, బెల్లం జయంత్ బాబు, సర్పంచి మమత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

దద్దాలకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి- సిఎస్ పురంయూరల్

వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌కు మద్దతుగా ఆయన సోదరీమణులు, వైసిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కొండబోయినపల్లి, కొండ్రాజు పల్లి, పెద్ద గోగులపల్లి, ఆశంవారి పల్లి, ఆరెపాలెం గ్రామాలలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే దద్దాల నారాయణ యాదవ్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ సోదరీమణులు దద్దాల వరలక్ష్మి, వరకుమారి, పుల్లమ్మ శ్రీదేవి, జడ్‌పిటిసి మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, నాయకులు పాలుగుళ్ళ మల్లికార్జున రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, షేక్ బుజ్జి, ముడుమాల నారాయణరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతి రెడ్డి, బొర్రాజు రమణయ్య, ఎం.అటేలయ్య, అంబాల శేఖర్ రెడ్డి, పులి మాల్యాధి రెడ్డి, వాడా లక్ష్మిరెడ్డి, మోరం మోరార్జీ, ముప్పాళ్ల వసంత కుమార్, సూరిపోగు ఆంథోని, బసివి శేఖర్, దుద్దుకూరు శ్రీనివాసులు, మిరియం వెంకటేశ్వర్లు, పందిటి వెంగళరావు, షేక్ హుస్సేన్, రుసుం రఫీ, గోను చంద్రశేఖర్ రెడ్డి, బత్తుల మాలకొండయ్య, సంగిశెట్టి వాసు, తోట అశోక్, రాగసాని పుల్లయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో బిఎన్. విజయకుమార్

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని బూరేపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు ఆదివారం టిడిపిలో చేరారు. టిడిపి కూటమి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ టిడిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని తెలిపారు. పేదల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు సూపర్‌సిక్స్ పథకాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. టిడిపి హయాంలో గ్రామాలు అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. వైసిపి పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సుంకర గురవయ్య, సిరిమల్ల వీరాంజనేయులు, కురిచేటి పోతురాజు, కేశవరపు గురుప్రసాద్, కావూరి నాగరాజు, మంద యెషయా కావూరి దేవదాసు, పమిడి అవినాష్, పమిడి రామకష్ణ, కేసవరపు గోవింద రాజులు, దాసరి మరియదాసు, తేళ్ల రామాంజనేయులు, కావూరి సుబ్బారావు, కురిచేటి చరణ్, బొమ్మనబోయిన ప్రసన్నాంజనేయులు, కురిచేటి పోతురాజు, కాకుమాను సుబ్బారావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, టిడిపి మండల అధ్యక్షుడు జయంత్ బాబు, గ్రామ అధ్యక్షుడు బోడపాటి రామకష్ణ,కొమ్మాలపాటి సుబ్బారావు,రావిపాటి శ్రీనివాసరావు, కొమ్మాలపాటి నవీన్ , తాతపూడి నాగరాజు, దాసరి నవీన్, బొమ్మనబోయిన శ్రీనివాసరావు, కోనికి వెంకయ్య, పాలడుగు నిఖిల్ పాల్గొన్నారు.

447 బ్యాలెట్ ఓట్లు పోల్

ప్రజాశక్తి-కొండపి

కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో 447 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.కుమార్ తెలిపారు. శనివారం పిఒలు, ఎపిఒలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఆదివారం నుంచి మంగళవారం వరకూ ఒపిఒలు , అదనపు పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 1172 మందికి బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన తెలిపారు.

దర్శి : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రంలో ఆదివారం 467 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు.

యానాదుల సంక్షేమమే థ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

యానాదుల సంక్షేమమే థ్యేయమని, వారికి సొంత ఇళ్లు నిర్మిస్తామని వైసిపి కొండపి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో యానాదులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గృహాలు లేక యానాదులు ఇబ్బందులు పడుతున్న విషయం తన దష్టికి వచ్చినట్లు తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి యానాది కాలనీని సంద ర్శించి అర్హులైన వారికి సొంత గృహాలు నిర్మిస్తామన్నారు. ఎన్నికల్లో వైసిపికి అందరూ అండగా ఉండాలని కోరారు. శాసన మండలి సభ్యులు కుంభా రవిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ద్వారానే యానాదులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో యానాదులు వైసిపి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాపూరి ప్రభావతి, సర్పంచి రాజ్యలక్ష్మి , ఎంపిటిసి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సురేష్

టిడిపితోనే సామాజిక రక్షణ : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి

సామాజిక రక్షణ మరియు పిల్లల భవిష్యత్తు కోసం టిడిపి పట్టం కట్టాలని టిడిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. కురిచేడు మండల పరిధిలోని మర్లపాలెం, దేకనకొండ, బయ్యారం, పెద్దవరం, అగ్రహారం, గొల్లపాలెం, కాటమవారిపల్లి, పేరంబొట్లపాలెం, కల్లూరు, కాశీపురం, బోధనంపాడు గ్రామాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి మన పొలాలను మన భూములను లాక్కునే కుట్ర చేస్తున్నారని తెలిపారు. అందుకు రక్షణ కావాలంటే తెలుగుదేశానికి పట్టం కట్టాలన్నారు. తనను ఆదరిస్తే దర్శి నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలదిస్తానని తెలిపారు. దర్శి ఎమ్మెల్యేగా తనను, టిడిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గెలిపించాలని కోరారు. దర్శి మండలం తూర్పు వీరాయపాలెం గ్రామానికి చెందిన పలువురు ఎస్‌సిలు టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత సాగర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కురిచేడు మండల అధ్యక్షుడు వేములయ్య, మాజీ అధ్యక్షుడు కె.నాగరాజు, టిడిపి నాయకులు సీతయ్య, సత్యనారాయణ, సాంబయ్య, ఆదినారాయణ, నాగేశ్వరరావు, నరసయ్య, రోశయ్య, బాలయ్య, చంద్రారెడ్డి, సుబ్బయ్య, నాగయ్య, గౌస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గొట్టిపాటి లక్ష్మి

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తాం

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి దామచర్ల సత్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేస్తామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తెలిపారు. జరుగమల్లి మండలం ఎడ్లూరుపాడులో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంగా భూములు నుంచి బిడ్డలకు, బిడ్డల నుంచి వారి వారసులకు చెందుతాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమలు లోకి వస్తే మన ఆస్తులు అధికారుల చేతిలో పెట్టి వాళ్ళ చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్ర రావు, టిడిపి మండల అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, పోటు పెదబాబు, పొన్నగంటి వెంకటరావు, నవులూరి వెంకటేశ్వర్లు, మురకొండ వెంకట్రావు, గొట్టిపాటి మాధవ, వెంకట్రావు, బెజవాడ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న దామచర్ల సత్య

ఆర్యవైశ్యుల సమావేశంలో ఎంఎల్ఎ సత్యప్రసాద్

టీడీపీతోనే ఆర్యవైశ్యులకు మేలు

ప్రజాశక్తి - రేపల్లె

టీడీపీ ప్రభుత్వంలోనే ఆర్యవైశ్యులకు మేలు జరిగిందని ఎంఎల్ఎ అనగానీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యులకు వైసీపీ ప్రభుత్వంలో మేలు జరుగకపోగా కక్షసాధింపు చర్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు సవాళ్లు చేయటం మానుకుని ఆర్యవైశ్యులకు మంచి చేయాలని కోరారు. ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు.

ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి నక్క ఆనందబాబు

సూపర్ సిక్స్ పథకాల ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం తొట్టెంపూడి గ్రామంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి నక్క ఆనంద్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, బాపట్ల ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. టిడిపి గ్రామ నాయకులు రుద్రపాటి కోటిస్వామి, తలతోటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, వామపక్ష నాయకులు

కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కాంగ్రెస్ అభ్యర్థి బూరగ సుబ్బారావు భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామాల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం, సిపిఐ నాయకులతో కలిసి చేపట్టిన ప్రచారంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పత్రాలను ప్రజలకు అందజేసి ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో, దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకించే అన్ని రాజకీయ శక్తులు, పార్టీలు ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు, గౌస్ బెగ్, సిపిఎం నాయకులు ఎం సత్యనారాయణ, జి నాగరాజు, వి వెంకటరామయ్య, దీపాల సత్యనారాయణ, బి సుబ్బారావు, సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హోం ఓటింగ్ ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

హోం ఓటింగ్ ప్రక్రియను రిటర్నింగ్ అధికారి జి రవీందర్ ఆదివారం పరిశీలించారు. 85ఏళ్లు దాటిన వృద్ధులు పోలింగ్ కేంద్రానికి రాలేని పక్షంలో వారికి ఎన్నికల కమిషన్ ఇంటి దగ్గర నుండి ఓటు వేసుకునే సౌలభ్యాన్ని కల్పించింది. దీనిలో భాగంగా మండలంలోని పోతుకట్ల, ఉప్పుటూరు గ్రామాల్లో జరిగిన హోం ఓటింగ్ ప్రక్రియను ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దారు సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రధాన సమస్యల ప్రస్తావన లేని ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పంగులూరు

ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలైన టిడిపి, వైసిపిలు గ్రామాల్లో వాహనాలతో అభ్యర్థులు, అభ్యర్థుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు, నాయకుల ద్వారా ఇంటింటికి తిరిగి ఓట్ల అభ్యర్థిస్తున్నారు. గ్రామాల్లో డీజే సౌండ్లతో హోరెత్తిస్తున్నారు. తమ నాయకుడు గొప్ప అంటే తమ నాయకుడు గొప్పని చెప్పుకోవడమే కాకుండా తాము అధికారంలోకి వస్తే పేదలను ఉద్ధరిస్తామని మేనిఫెస్టో కాగితాలు ఓటర్లకు పంచుతున్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు రకరకాల హామీలు ఇస్తున్నారు. అయితే నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను ప్రస్తావించడంలో ఇరు పార్టీల నాయకులు మరిచిపోతున్నారు. రెండు దశాబ్దాలుగా నియోజకవర్గంలో పేరుకుపోయిన పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, భవనాసి రిజర్వాయర్ గురించి ప్రస్తావించడం లేదు. ప్రజలు కూడా చిన్న చిన్న ప్రలోభాలకు తలూపటమే తప్ప తమ కష్టాలను తీర్చే పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, భవనాసి రిజర్వాయర్ల గురించి మాట మాత్రం కూడా అడగటం లేదు. దీంతో ఈ సమస్యలు అడుగున పడిపోతున్నాయి. పూర్తిగా వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం చేసుకునే కొరిశపాడు, దైవాలరావూరు, రావినూతల, పమిడిపాడు, రాచవూడి, ప్రాసంగులపాడు గ్రామాలతో పాటు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంలోని పోతవరం, బి నిడమానూరు, కె తక్కెలపాడు, కల్లగుంట గ్రామాలకు చెందిన సుమారు 20వేల ఎకరాలకు సాగునీటితో పాటు ఆయా గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఉద్దేశించిందే పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం. ఈ పథకానికి 2008 జూన్ 5న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కొరిసపాడు దగ్గర శంకుస్థాపన చేశారు. రూ.177కోట్ల వ్యయంతో పథకాన్ని నిర్మించాలని రూపకల్పన చేశారు. 2010 నాటికి దీనిని ప్రారంభించాల్సింది. అయితే లైలా తుఫాను కారణంగా కొంత జాప్యం, అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కొంత జాప్యం జరిగి ఇప్పటికీ 67శాతం పని మాత్రమే జరిగింది. ఈ పథకం పూర్తి కాకపోవటం వలన ముంపు గ్రామంలో ఉన్న కొత్తపాలెం ప్రజలు ఈ 14ఏళ్ల కాలంలో అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. పైగా ఇప్పటివరకు జరిగిన పని

ముళ్ల పొదల్లో ఉన్న ఎత్తిపోతల పథకం

కూడా ఉపయోగంలోకి రాకుండా పోయిందని ప్రజలు భావిస్తున్నారు. శంకుస్థాపన జరిగినప్పటి నుండి రేపు జరగబోయే ఎన్నికల నాటికి నాలుగో విడత ఎన్నికలు జరుగుతున్నట్లు. ప్రజాప్రతినిధులు మారుతున్నారు. పాలకులు మారుతున్నారు. అయినా ఈ పథకానికి మోక్షం ఎప్పుడో ఎవరికి అంతు పట్టని సమస్యగా మిగిలింది. దీని గురించి పట్టించుకున్న నాధుడే లేడు. కనీసం ఎన్నికల ప్రచారంలో కూడా ఈ సమస్య ప్రస్తావనకు రావడం లేదు. భవనాసి రిజర్వాయర్ నిర్మాణంకు రూ.11 కోట్లతో నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి శంకుస్థాపన చేశారు. గుండ్లకమ్మ నదిలో గోకనకొండ దగ్గర చెక్ డాం నిర్మించి అక్కడ నుండి కాలువ ద్వారా గల్లకమ్మ నీటిని భవనాసి రిజర్వాయర్ మళ్ళించడం ద్వారా సింగరకొండ పాలెం, వేలమూరిపాడు, కొంగపాడు గ్రామాల భూములకు సాగునీరు అందించడంతోపాటు తాగు నీటిని కూడా అందించడం ఉద్దేశం. అయితే గోకనకొండ దగ్గర చెక్ డాం నిర్మాణం జరిగింది. కాలువ తవ్వకంలో ఈ 14ఏళ్ల కాలంలో చిన్న సమస్యను కూడా అధిగమించే ప్రయత్నం చేయకపోవడంతో ఈ రిజర్వాయర్ నిర్మాణం నిలిచిపోయింది. రిజర్వాయర్‌పై రైతులు ఆశలు వదులుకున్నారు. ఈ సమస్య కూడా ఎన్నికల ప్రస్తావంలో రావటం లేదు. ఇంకా నియోజకవర్గంలో అనేక సమస్యలు మరుగున పడిపోయాయి. ప్రజలకు శాశ్వత పరిష్కారాన్ని అందించే సమస్యలను ప్రస్తావించకుండా, వాటిని పరిష్కరించకుండా నాయకులు చేసే ప్రసంగాలు మరో 5ఏళ్లపాటు ప్రజలను మోసం చేస్తున్నట్టేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

కారును ఢీ కొట్టిన లారీ - నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి, సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన వెల్లల చెరువు వెంకటేశ్వర్లు (బాబు పంతులు) ఆయన కుమార్తె, ఉపాధ్యాయురాలు విష్ణు ప్రియ, ఆయన అక్క ఉపాధ్యాయు రాలు గోపు పద్మ, విష్ణు ప్రియ ఇద్దరు పిల్లలు కలిసి అద్దంకిలో ఆదివారం జరిగిన బ్యాలెట్ ఓటింగ్‌కు కారులో బయలుదేరి వెళ్లారు. తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2గంటల సమయంలో శాంతి నగర్ సమీపంలో అద్దంకి – నార్కెట్‌పల్లి రహదారిపై యుటర్న్

ప్రమాదానికి గురైన కారు

వద్ద బైకును తప్పించే క్రమంలో కారు డ్రైవర్ కేసరి శ్రీనివాసరెడ్డి ఉండగా వెనుక నుండి అతి వేగంగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో కారు నుజ్జైంది. కారులో ఉన్న వెంకటేశ్వర్లు కాలు విరిగింది. విష్ణు ప్రియకు, గోపు పద్మకు, కారు డ్రైవర్ శ్రీనివాసరెడ్డికి తలలు పగిలి తీవ్ర గాయాలయ్యాయి. విష్ణు ప్రియ పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. వారందరిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు కిమ్స్‌కు తరలించారు.

జగన్ గెలుపు..పేద వర్గాల అభివృద్ధికి మలుపు

ప్రజాశక్తి - మార్కాపురం

జగన్ గెలుపు పేద వర్గాల అభివృద్ధికి మలుపని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఎంఆర్‌పిఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని అన్నారు. మాటిస్తే నిలబడే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, క్రైస్తవులు జగన్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ఇస్తామని తిరుపతి వెంకన్న సాక్షిగా మాట ఇచ్చి మాట తప్పారని అన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో అర్ధ రూపాయి ఖర్చు కానీ వర్గీకరణ చట్టం పార్లమెంటులో ప్రవేశ పెట్టకుండా సుప్రీంకోర్టుకు తోసి వేశారన్నారు. ప్రధాని మోదీ మాదిగలతో కలిసి పని చేస్తామని చెప్పడం మాదిగలను నమ్మించి నిట్టనిలువునా గొంతు కోసినట్లేనని ఆరోపించారు. చంద్రబాబు మాదిగలకు పెద్ద మాదిగ ఉంటానని చెప్పి దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. మందకృష్ణను, చంద్రబాబును, బిజెపిని నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. జగన్ గెలిస్తే

సమావేశంలో ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ

మాదిగలు అభివృద్ధి చెందుతారని అన్నారు. ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు అన్నా రాంబాబు, కెపి నాగార్జునరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కోకన్వీనర్ పానుగంటి షాలెం రాజ్, రాష్ట్ర నాయకులు మందాడి పీటర్ మాదిగ, మైనార్టీ నాయకులు ఉస్మాన్ భాష, దరివేముల రమేష్, వైసిపి మహిళా నేత ఆదిమూలపు రోజ్ లీడియా, జయమ్మ, ప్రియాంక, ఆనంద్, విజయ్, నాగరాజు, యేసు, రత్నం, విడుదల అశోక్, మోసే, త్రిపుర, చిన్న పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి - అద్దంకి

వేగంతో ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టి యువకుడు అక్కడక్కడే మృత్యువాత పడగా మరో యువకుడు చికిత్స కొరకు ఒంగోలు తరలిస్తుండగా మృతి చెందిన ఘటన ఆదివారం తెల్లవారు జామున పట్టణ సమీపంలోని సింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా జరిగింది. హైదరాబాదు నుండి పల్సర్ బైకుపై నెల్లూరు పట్టణానికి వస్తున్న సమయంలో సింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా వేగంగా డివైడర్ ఢీ కొట్టడంతో నెల్లూరు జిల్లా కావలి పట్టణానికి చెందిన గుడ్లూరు రాజేష్ (19), నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం తలమంచి గ్రామానికి చెందిన మరో యువకుడు కంచి చరణ్ (22) మృతి చెందారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను సేకరించారు. ప్రమాద ఘటనపై మృతుల బంధువులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాలను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది.

ఎన్నికల ప్రచారంలో అనగాని సత్యప్రసాద్

అనగాని విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - నగరం

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి అనగాని సత్యప్రసాద్ మండలంలోని పేటవారిపాలెం, కారంకివారిపాలెం, చినమట్లపూడి, పూడివాడ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనను అంతమొందించాలని కోరారు. ఈనెల 13న జరుగు ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ జెడ్పిటిసి మేక వెంకట శివరామకృష్ణ, కాసాని శ్రీనివాసరావు, ఆళ్ల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

లారీ బోల్తాపడి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

మినీ లారీ వేగంగా వెళుతున్న సమయంలో ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో బోల్తా కొట్టిన ఘటనలో ఒకరికి తలకు తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్ప గాయాలైన ఘటన మండలంలోని తిమ్మాయపాలెం సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఆదివారం ప్రమాదం జరిగింది. క్షతగాత్రులు ముండ్ల మూరు మండలం సింగన్నపాలెంకు చెందినవారుగా గుర్తించారు. మినీ లారీలో ఐదుగురు ఉన్నారు. వీరంతా సింగరకొండ వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళుతున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది.

వ్యవసాయ కూలీకి పాము కాటు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఉపాధి కోసం పొలం పనులకు వెళ్లిన మహిళా వ్యవసాయ కూలీ మండలంలోని కోనంకి గ్రామ సమీప పంట పొలాల్లో పాము కాటు వేసింది. దీంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వలపర్ల గ్రామానికి చెందిన షేక్ ఫాతిమా అదే గ్రామానికి చెందిన కొంతమంది మహిళలతో కలిసి కోనంకి గ్రామానికి చెందిన రైతు పొలంలో మిరపకాయలు కోయడానికి ఆదివారం ఉదయాన్నే వెళ్లారు. పొలంలోకి దిగి మిరపకాయలు కోస్తున్న ఫాతిమాను అక్కడే ఉన్న పాము ఒక్క సారిగా రెండు కాళ్లకు చుట్టుకొని పలుమార్లు కాటు వేసింది. ఫాతిమా కేకలతో అప్రమత్తమైన తోటి కూలీలు వెంటనే ఆటోలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్ కిషోర్ కుమార్ ప్రథమ చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

FORMAT C-1

(FOR CANDIDATE TO PUBLISH IN NEWSPAPERS, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the Judgment Dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **VIJAY KUMAR B N (BOMMAJI NIRAN JAN VIJAY KUMAR)**

Name of the Political Party : **TELUGUDESAM**

(Independent candidates should write "Independent" here)

Name of the Election : **ASSEMBLY**

Name of the Constituency :**107-SANTHANUTHALAPADU (SC)**

I, VIJAY KUMAR BN (BOMMAJI NIRANJAN VIJAY KUMAR) (Name ofcandidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No.	Name of the Court	Case.No.& dated	Status of Case(S)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1.	Hon'ble Judicial First Class Magistrate Court, Addanki.	CC. No.-NIL-Crime No. 220/2023 of Martur Police Station. Dt. 19.09.2023	Under Investigation	Sections 143, 188, 341 r/w 149 IPC On 19.09.2023 at 11.10 hrs at TDP Party Camp Office at Isukadarsi Village of Martur Mandal, Bapatla District, there is case of unlawful assembly and disobedience of the orders of section 30 Police Act and gathering the people to commit an offence of common object of breaching of piece, law and order and causing obstructions and wrongfully restraining the people by conducting the rally and procession with the vehicles on the road
2.	Hon'ble Special Excise Court, Ongole	CC.NO.-NIL- , Crime 260/2023 of Chimakurthy Police Station Dt. 16.09.2023	Under Investigation	188, 341, 143, r/w 149 IPC. On 16.09.2023 at 19:00 hrs on Chimakurthy Bus Stand center to Chimakurthy Town alleging that myself and some others, taking out the procession Candle Rally without taking any permission and there by violated the rules by way of stopping the vehicles on the road.
3.	Hon'ble III'd Addl Judicial First Class Magistrate Court, Ongole.	CC. No.-NIL-Crime 864/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021	Under Investigation	143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 21:15 hrs at Throvagunta Village, Ongole Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease And Fur ther Violated AP Police Act Rules.
4.	Hon'ble IIId Addl. Judicial First Class Magistrate Court, Ongole.	CC. No.-NIL-Crime 863/2021 of Ongole Taluka, Police Station. Dt.11.11.2021	Under Investigation	143, 341, 269, 270, 188 r/w 34 IPC 32 PA-1861. On 11.11.2021 at 20:15 hrs at Maddiralapadu Village N.G. Padu Mandal alleging that myself and others gathered around two thousand people and caused obstruction to public and vehicular traffic and also participated in rally without wearing mask and caused spread of COVID-19 Disease\ and further violated AP Police Act Rules.
5.	Hon'ble Special. Excise Court, Ongole	CC. No.-NIL-Crime 224/2021 of NG Padu Police Station. Dt. 10.11.2021	Charge Sheet filed on 13.01.2024	341, 269, 270, 290, r/w 149 IPC, 32 PA-1861. On 10.11.2021 at 15:30hrs near Ommevaram cross road alleging that myself and others violated the Model code of conduct and negligently to spread infection of disease and stopped the traffic and conducted a meeting and violating the conditions of any license granted by the Concerned authorities

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of the Court & date(s) of order (s)	Description of offences (s) & punishment imposed	Maximum Punishment imposed
	NIL	NIL	NIL

Sd./- **VIJAY KUMAR BN**

MLA'contesting Candidate, TDP, 107 - Santhanuthalapadu (SC) AC-AP, Elections-2024

60 కుటుంబాలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులో సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్ నివాసంలో ఆదివారం మండలంలోని మైనంపాడు గ్రామ అంబేద్కర్ నగర్‌లోని వైసీపికి చెందిన 60 కుటుంబాలవారు ఆళ్ల మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఆళ్ల అవినాష్ సారధ్యంలో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బిఎన్ విజయకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల అవినాష్, మాదాల రవి, వదినేని రామాంజనేయులు, ఆళ్ల రంగయ్య, ఆళ్ల సుబ్బారావు, 76వ బూత్ ఇన్‌ఛార్జి ఉప్పుటూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జి తెలుగు రాము, ఆళ్ల రవి, అల్లడి బ్రహ్మయ్య, ఎండ్లూరి నాగరాజు, ఆకుల బ్రహ్మయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బూరేపల్లి నుంచి 15 కుటుంబాలు చేరిక

మద్దిపాడు మండలం బూరేపల్లి గ్రామం నుంచి 15 కుటుంబాల వారు టిడిపి సంతనూతలపాడు అభ్యర్థి బీఎన్ విజయకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన సుంకర గురవయ్య, సిరిమళ్ల వీరాంజనేయులు, కురిచేటి పోతురాజు, కేశవరపు గురుప్రసాద్, కావూరి నాగరాజు, మందా యెషయా, కావూరి దేవదాసు, పమిడి అవినాష్, పమిడి రామకృష్ణ, కేశవరపు గోవింద రాజులు, దాసరి మరియదాసు, తేళ్ల రామాంజనేయులు, కావూరి సుబ్బారావు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మండవ జయంత్ బాబు, నాయకులు బోడపాటి రామకృష్ణ, కొమ్మాలపాటి సుబ్బారావు రావిపాటి శ్రీనివాసరావు, కొమ్మాలపాటి నవీన్, తాతపూడి నాగరాజు, దాసరి నవీన్, బొమ్మనబోయిన శ్రీనివాసరావు, కొనికి వెంకయ్య పాలడుగు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వారితో బీఎన్ విజయ్ కుమార్

మట్టిగుంట నుంచి 100 కుటుంబాలు..

నాగులుప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామంలో వైసీపీ నుంచి 100 కుటుంబాలు దివి వున్నారావు నాయకత్వంలో నియోజక వర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యామినిబాల టీడీపీ రాష్ట్ర కార్య దర్శి అడకా స్వాములు, మండల టీడీపీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, మండల నాయకులు గుమ్మడి సాయిబాబా, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఒ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు తహశీల్దారు కార్యాలయంలో గల గిద్దలూరు శాసనసభ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆదివారం ఎన్నికల వ్యయ పరిశీలకులు సాతే సందీప్ ప్రదీప్‌రావు సందర్శించి, ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆరా తీశారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయ వివరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆర్‌ఒ డి నాగజ్యోతికి అభ్యర్థుల ఎన్నికల నిర్వహణ వ్యయాలపై తగు సూచనలు ఇచ్చారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

ప్రచారం చేస్తున్న మాగుంట కుటుంబసభ్యులు

టిడిపితోనే రైతులకు మేలు

ప్రజాశక్తి-కొండపి

టిడిపి ప్రభుత్వం వస్తేనే రైతులకు మేలు జరుగుతుందని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం కొండపిలోని పలు వీధులలో ఇంటింటి ప్రచారం మాగుంట కుటుంభసభ్యులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నుంచి వైసిపి ప్రభుత్వం రూ.కోట్లు గడించిందన్నారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డికి, కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామికి సైకిలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామస్తులను కోరారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తి చూసి ఓటు వేయాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు రావిపాటి సీతమ్మ, మాగుంట శ్రీనివాసులరెడ్డి చెల్లెలు హితారెడ్డి, సుధ, మేనకోడలు ప్రణతిరెడ్డి, మనవరాలు జాహ్నవి, కొండపి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొద్దులూరి ప్రసన్నలక్ష్మి, మాజి యంపిపి దేపూరి రత్తమ్మ, కొండపి మండల నాయకులు పాల్గొన్నారు.

ఆ ప్రభుత్వ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పోలిరెడ్డిపాలెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న భువనగిరి వెంకటసుబ్బయ్య వైసిపి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడని పెదకంద్ల గుంట తేదేపా నాయకులు ఆర్వో ఏ కుమార్‌కి విన్నవించు కున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒక పార్టీకి కొమ్ముకాస్తున్నాడని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్వోకి తెలిపారు. ఎన్నికల విధివిధానాలను విరుద్ధంగా పనిచేస్తున్న అధికారులు, సాక్ష్యాలు చూపించినా ఇంతవరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు.

ఎంపిపి కడప లక్ష్మి, కుందూరు కల్పనారెడ్డిలను సన్మానిస్తున్న మహిళలు

జగన్‌ను మళ్లీ సిఎం చేసుకుందాం
కుందురు కల్పనారెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని వైసిపి గిద్దలూరు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి భార్య కల్పనారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మి, గిద్దలూరు మండల మాజీ ఎంపీపీ కడప వంశీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పొదిలికొండపల్లె, కిష్టంరాజుపల్లె, గుర్రాలపేట, పొట్టిరెడ్డిపల్లె గ్రామాల్లో కుందూరు కల్పనారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి వైసిపి సంక్షేమ పథకాలను వివరించారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, రాజీనామా చేసిన వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఓటు వేయకుండా

అడ్డుకుంటే కేసులు పెడతాం..

- కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్
- ఓటరు చైతన్య కరపత్రాలు ఆవిష్కరణ

ఓటరు చైతన్య కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్సి, ఎస్‌టిలను ఓటు వేయకుండా అవాంతరాలు కల్పించినా, తమకు ఓటేయాలని బెదిరించే వ్యక్తులపైనా కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ హెచ్చరించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు రూపొందించిన ఎస్సి, ఎస్‌టి ఓటర్ల చైతన్య ప్రచారోద్యమ కరపత్రాలను ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దినేష్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో నేటికీ ఎస్సి, ఎస్‌టి ఓటర్లను అడ్డుకుంటున్నారన్నారు. 2024 ఎన్నికల్లో ప్రకాశం జిల్లా మొత్తంలో 2183 పోలింగ్ స్టేషన్లకు, 486 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మకమైనవిగా జిల్లా ఎన్నికల అధికారి గుర్తించారని, వీటిల్లో ఎస్సి, ఎస్‌టిలకు సంబంధించిన ఒక్క పోలింగ్ స్టేషన్ లేకపోవటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గంలోనే అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో జరిగే ఓటింగ్‌ను 100 శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని ఆదేశించిందన్నారు. జిల్లాలోని ఎస్సీ రిజర్వుడు కొండపి, సంతనూతలపాడు ఎర్రగొండపాలెం నియోజకవర్గాలతో పాటు జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఎస్సీ ఎస్టీ ఓటర్లను గతంలో అడ్డుకున్న ఘటనలు జరిగాయన్నారు. స్పందించిన కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సి, ఎస్‌టి ఓటర్లను అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామన్నారు. నీలం నాగేంద్రరావు రూపొందించిన కరపత్రాన్ని తనకు వాట్సప్ ద్వారా పంపాలని, తాను ఆ కరపత్రాన్ని ఎన్నికల కమిషనరుకు పంపుతానన్నారు. ఎస్సీ, ఎస్టీ ఓటర్లకు సంబంధించి ఎస్సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టంలోని అంశాల పట్ల ఎన్నికల అధికారులకు అవగాహన కల్పిస్తామన్నారు. బాధితులు సమీప పోలీస్‌స్టేషన్, జిల్లా ఎస్పి, కలెక్టర్, ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రకాశం జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వేలూరి శ్రీనివాసులు, కాకుమాను రవి, గోగులమూడి రంజిత్, దారా బాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఓట్లు అర్థిస్తున్న విజయ్‌కుమార్

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా: బిఎన్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

'నాకు ఓటు వేసి గెలిపించి అవకాశమివ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా' అని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ ఓటర్లకు విన్నవించారు. మండలంలోని పి గుడిపాడు గ్రామంలో ఆదివారం బీఎన్ విజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో వుంటానని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి, టీడీపీ మ్యానిఫెస్టో గురించి ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు బాపట్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్‌కు ఓటు వేసి ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి యామినిబాల, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు) గ్రామ టీడీపీ నాయకులు రామకృష్ణారెడ్డి (రాము), మండల టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బోడపాలెంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక

మండలంలోని బోడపాలెంలో 20 కుటుంబాల వారు ఆదివారం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బీఎన్ విజయ్‌కుమార్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి విజయ్‌కుమార్ కండువాలు కప్పి ఆహ్వానించారు.

టిడిపిలో చేరినవారితో ముత్తుముల అశోక్‌రెడ్డి

టీడీపీలో ఆర్య మరాఠి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చేరిక

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో కొమరోలు గ్రామానికి చెందిన ఆర్య మరాఠి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కొమరోలు మండల అధ్యక్షులు అంబవరపు సుబ్రహ్మణ్యం 50 కుటుంబాలతో సహా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 13న జరిగే ఎన్నికల్లో కొమరోలు మండలంలో అశోక్‌రెడ్డికి భారీ మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన మోతె రమణ, కోటేశ్వరరావు, జాజం శ్రీనివాసులు, రంగారావు, కామేష్, కదం వెంకటేశ్వర్లు, రామయ్య, సిద్దయ్య, రాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యర్రగొండపాలెం సిఐ రాములు నాయక్ అన్నారు. ఆదివారం యర్ర గొండపాలెం పట్టణంలో సిఆర్‌పిఎఫ్ బలగాల తో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాములునాయక్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని అన్నారు. పోలీసులు భద్రత కల్పిస్తారనే ఆలోచన ప్రజల్లో కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు అంతరాయం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అందరూ ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కావవద్దని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుదర్శన్, పోలీస్, సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోండి

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన మాగుంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని టిడిపి-బిజెపి-జనసేన కూటమి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఒంగోలు సంతపేట డిఆర్ఆర్ మున్సిపల్ హైస్కూలులో పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని మాగుంట ఆదివారం సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో అధికారులతో మాట్లాడి నమోదైన పోస్టల్ బ్యాలెట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధులలో పాల్గొంటున్న 33 విభాగాలకు చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్, న్యాయవాది యత్తపు కొండారెడ్డి పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాగుంట

Format C-1

(for Candidate to Publish in Newspapers, TV)

Declaration about criminal cases :

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

(1) Name and address of candidate : Sri Guduri Erixion Babu Father's name Abraham, aged about 55 years, resident of 2-102, Chenchu Lakshmi Nilayam, Veginati Street, Andhra Pragathi Bank Back side, Yerragondapalem Town and Mandal, Prakasam District - 523329.

(2) Name of political Party : **Telugu Desam Party** (Independent candidates should write "Independent" here)

(3) Name of Election : **GENERAL ELECTION - 2024** (Member of Legislative Assembly)

(4) Name of Constituency : **102 - YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY**

I **GUDURI ERIXION BABU** (Name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

11 (a)	FIR No. with name and address of Police Station concerned	Cr.No. 220/2023 Marur Police Station Martur, Bapatla District	Cr.No. 135/2022 Ongole One Town Police Station, Ongole Prakasam District	Cr.No. 35/2022, Dornala Police Station, Prakasam District.	Cr.No. 24/2022 of Markapur Rural police Station Prakasam District
(b)	Case name of the Court	A.J.F.C.M Addanki Bapatla District	MC. 133/2022 in Cr.No. 135/2022 Mandal Executive Magistrate, Ongole	CC.No. 568/2023 in A.J.F.C.M Court Markapur in A.J.F.C.M, Court Prakasam District	C.C.No. 413/2022 in A.J.F.C.M. Court Markapur Markapur
(c)	Section (S) of Concerned acts /codes involved (give number of the section, e.g. section of IPC etc)	U/S 143,149,188 341, of IPC	U/s 143, 341 of IPC	U/s 143,283,341,188 r/w 149 of IPC	U/S 188, r/w. 149 of IPC
(D)	Brief descriptionof offence	My self along with the followers of TDP, Staged a Dharna and taken a rally on the High	A Dharna was organised in front of RIMS Hospital Ongole with the followers of TDP	My self and some other TDP followers held a Dharna at Dornala Nataraj Centre on 9-03-2022 at 11.30 A.M	A Dharna my self along with TDP in Charge Markapur held a Dharna for Velugonda Project near Haiway bridge on NH 565. Dated 9-02-2022
(E)	Wherether Charges have been framed (mention YES/No)	No	No	No	No
(F)	If answer against (e) above is yes, then give the date of which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable
(G)	Wherther any appeal /application for revision has been field against the proceedings (mention yes/No)	No	No	No	No

(B) Details about cases of conviction for criminal Offences :

S.No.	Name of the Court & Date(s) of of order (S)	Description of & Punishment Imposed	Maximum Punishment imposed	
1	Not Applicable	Not Applicable	Not Applicable	Not Applicable

I In the cate of election to council of States of election to legislative Council by MLA's mention the election concerned in the place of name of constituency

Sd/- Sri Guduri Erixion Babu

MLA CONTESTING CANDIDATE, Telugu Desam Party, 102-YERRAGONDAPALEM ASSEMBLY CONSTITUENCY

టిడిపిలోకి వైసిపి కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్రంలో వైసిపి పాలన అధ్వానంగా ఉందని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా చేస్తున్న పరిపాలన నచ్చక తాను వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు ఐదవ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. పట్టణంలోని పేరాల 5వ వార్డు వైసిపి కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, నరసింహారావు రావు దంపతులు మరియు ఆ వార్డులోని పలువురు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంఎం కొండయ్య సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కొండయ్య టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్యకు సంపూర్ణ మద్దతుని తెలియజేసి.. ఆయన గెలుపునకు కషి చేస్తానని లక్ష్మి స్పష్టం చేశారు. ముందుగా పార్టీ కార్యాలయంలోనే కొండయ్య ఛాంబర్‌లో కుటుంబ సభ్యులతోను మరియు 5వార్డులోని పలువురు ముఖ్య నేతలతో కొద్దిసేపు భవిష్యత్తు రాజకీయ ప్రణాళికల గురించి చర్చించారు. అనంతరం కౌన్సిలర్ ఉల్లిపాయల సుబ్బయ్యతో పాటుగా, 5 వార్డులో పలువురికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టిడిపిలో చేరిన సూరగాని లక్ష్మి

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని టిడిపి-బిజెపి-జనసేన పార్టీ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దామచర్ల జనార్ధనరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఒంగోలు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో ఒంగోలు నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కుటుంబసభ్యులతో ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల, మాగుంట మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటామని వారు తెలియజేశారు. అనంతరం దామచర్ల జనార్ధనరావు, మాగుంట శ్రీనివాసులురెడ్డిని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

దామచర్ల, మాగుంట

దామచర్ల, మాగుంటను సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణులు

పార్టీలకతీతంగా

పథకాలు అందించిన ఘనత వైసిపిదే..

ప్రజాశక్తి-కొండపి

గత ప్రభుత్వంలో వారి పార్టీ వారికే సంక్షేమ పథకాలు అందాయని, కానీ జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా కుల, మత, ప్రాంతం తేడా లేకుండా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు ఇవ్వడం జరిగిందని రాష్ట్ర పురపాలక మంత్రి వర్యులు, కొండపి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం మండలంలోని నేతివారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో వైకాపా శ్రేణులు పూలమాలలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల కోటిలింగయ్య, చింతల గ్రానైట్ అధినేత చింతల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదిమూలపు సురేష్

మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

రిటర్న్స్ దాఖలు చేసుకోవడానికి

నూతన సాఫ్ట్‌వేర్ ఎంతో ఉపయోగకరం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆదాయపన్ను రిటర్న్స్ దాఖలు చేసుకోవడానికి ఏర్పాటు చేసిన నూతన సాఫ్ట్‌వేర్ అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ ఎస్ నరసమ్మ తెలిపారు. ఒంగోలులోని రామనగర్ 8వ లైన్‌లో ప్రకాశం జిల్లా ఆదాయపు పన్ను శాఖ అధికారుల నూతన అతిథి గహాన్ని ఆదివారం నాడు ఆమె ప్రారంభించారు. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం వాస్తవ్యురాలైన నరసమ్మ ఆదాయపన్ను శాఖలో అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చీఫ్ కమిషనర్‌గా నియమితులవడం జిల్లాకి గర్వకారణమని పలువురు అధికారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ నరసమ్మ మాట్లాడుతూ సొంత జిల్లాకు ముఖ్యఅతిథిగా వచ్చి.. నూతన అతిథి గహం ప్రారంభోత్సవం చేయడానికి రావడం తనకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమెకు గురువులైన వెంకటేశ్వర్లు మాస్టారికి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమానికి విజయవాడ ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ బి.సునీత, గుంటూరు జాయింట్ కమిషనర్ సంధ్యారాణి, ఆదాయపన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ సెల్వన్ రాజు, ఒంగోలు శాఖ అధికారి ఎం.దాసు, చీరాల, నరసరావుపేట, తెనాలి, బాపట్ల, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదాయ పన్ను శాఖ అధికారులు చీఫ్ కమిషనర్ నరసమ్మకు ఘనంగా సన్మానం చేశారు.

ఆదాయపు పన్ను శాఖ చీఫ్ కమిషనర్ ఎస్.నరసమ్మ

అతిథి గృహాన్ని ప్రారంభిస్తున్న నరసమ్మ

ప్రచారంలో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

బూచేపల్లి ప్రచారం

ప్రజాశక్తి-ముండ్లమూరు

ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వేముల, శంకరాపురం గ్రామాలలో వైసిపి దర్శి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, బూచేపల్లి నందిని, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపగడపకూ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, మేడికొండ జయంతి, సూర్యదేవర అంజయ్య, చింత శ్రీనివాసులురెడ్డి, ఎనుముల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బాలినేని

నగర సమగ్రాభివృద్ధికి కృషి: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి ఒంగోలు నియోజకవర్గ అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మన ఒంగోలు..మన వాసన్న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన స్థానిక 19వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, 20వ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ ప్రాంతాలలో రోడ్‌షో నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, 19వ డివిజన్ కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు (చిన్నారి), 20వ డివిజన్ కార్పొరేటర్ పసుపులేటి విజయలక్ష్మి, పాల్గొన్నారు.

చెవిరెడ్డి సందడి..

19వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో వైసిపి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో ఆపార్టీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సందడి చేశారు. కొన్ని షాపులు, ఇళ్ల వద్దకు తిరిగి ఓట్లు అడిగారు.

బాలినేని కోడలు ప్రచారం...

25వ డివిజన్ పార్వతమ్మ గుడి ప్రాంతంలో బాలినేని కోడలు శ్రీ కావ్య ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట డిప్యూటీ మేయర్ వేమూర్రి బుజ్జి పాల్గొన్నారు.

కనిగిరిని

మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం..

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్రంలో కనిగిరిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, టీడీపీ 160 స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్‌లో టిడిపి శ్రేణులతో ఆదివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఉగ్ర నరసింహారెడ్డి పక్కా ప్రణాళికతో సొంత మేనిఫెస్టో రూపొందించడం ఆయన దార్శనికతకు నిదర్శనమన్నారు. ఈ ప్రాంతానికి శాశ్వత పరిష్కారం వెలిగొండ ప్రాజెక్ట్ అని, ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసి త్రాగు, సాగు నీటికి ఇక్కట్లు లేకుండా చేస్తామన్నారు. 500 రోజులుగా కనిగిరిలో అన్న కాంటీన్ నిర్వహించడం గొప్ప విషయమని చెప్పారు. అనంతరం కాశిరెడ్డి కాలనీకి చెందిన 22 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరగా ఉగ్రనరసింహారెడ్డితో కలిసి కండువా వేసి.. పార్టీలోకి ఆహ్వానించారు. అన్నా క్యాంటీన్‌ను డాక్టర్ ఉగ్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును డాక్టర్ ఉగ్ర ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, వివిఆర్ మనోహర్రావు, తమ్మినేని వెంకటరెడ్డి, చింతలపూడి తిరుపాలు, ముచ్చుమారి చెంచిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి దేవినేని ఉమా

మాట్లాడుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

బీసీల రక్షణ కోసం చట్టం..

యర్రగొండపాలెం: దశాబ్దాల తరబడి సామాజిక వెనుకబాటుకు గురైన బీసీల ఆత్మ గౌరవం కాపాడేందుకు టిడిపి ఆధ్వర్యంలో బీసీల రక్షణ కోసం బీసీ చట్టం ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో టిడిపి కూటమికి మద్దతు తెలుపుతూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. యర్రగొండపాలెం టిడిపి కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబును మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర, కంచర్ల సత్యనారాయణ గౌడ్, బాదరయ్య, యాపర్తి వీరయ్య, వెంకటేశ్వర్లు మాట్లాడారు.